మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 23.06.2026 | సంపుటి : 01 | సంచిక : 168 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 23.06.2026 | Volume : 01 | Issue : 168 | Pages : 12 | Cost : 2/- |







## కేంద్రమంత్రి అశ్విని వైష్టవ్‌తో

# సిఎం భేటీ

- కిషన్ రెడ్డితో కలసి వెళ్లిన రేవంత్
- మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ



**న్యూఢిల్లీ,జూన్ 22 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం.

మిగతా2లో...



## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

**రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం**

**నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష**

**హైదరాబాద్,జూన్ 22 :** తెలంగాణ హక్కుల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని

మిగతా2లో...



## లక్నోలో భారీ అగ్నిప్రమాదం

- కోచింగ్ సెంటర్‌లో మంటలు..14మంది దుర్మరణం
- తక్షణమే చర్యలకు దిగిన యూపి సిఎం యోగి
- ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి



**లక్నో,జూన్ 22 :** ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా

మిగతా2లో...

## ఇందిరమ్మ రాజ్యాం..
## ఇంటింటా సంక్షోభం

- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు




## ఓట్, సీట్ చోరీలో
# బిజెపి నిమగ్నం

**సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం**

**ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం**

**బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హనుమకొండ,జూన్ 22 :** సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్

మిగతా2లో...





## సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

- జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
- ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 22 :** రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

మిగతా2లో...

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు
# పూర్తి సహకారం

● దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి ● కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ ● రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,జూన్ 22 :** ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయి ంపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తా మని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన

మిగతా2లో...

## ఎపిలో పలు జిల్లాలకు
# వర్ష హెచ్చరిక

- అప్రమత్తం చేసిన విపత్తు నిర్వహణ శాఖ



**అమరావతి,జూన్ 22:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం

మిగతా2లో...

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

**రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్**




**మహబూబ్‌నగర్,జూన్ 22 :** హైదరా బాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...

మిగతా2లో...

## వర్షాకాలంలో
## ప్రజల భద్రతే ప్రాధాన్యం

● ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి ● వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం ● వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత ● అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి ● రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి ● నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి ● రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. లఖ్‌నవూ కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాద స్థలాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం)లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ రాజ్యాం..ఇంటింటా సంక్షోభం

**హనుమకొండ,జూన్ 22:**బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్దాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. తంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

# వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

**హైదరాబాద్,జూన్ 22:**రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇదివరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్/బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ-వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు.వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్-కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# ఎపిలో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగుపాటు ముప్పు ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్, బహిరంగ ప్రదేశాల్లో నిలబడవద్దని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు.

# ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్నీ తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

## - భార్యాభర్తలతో పాటు, మరో ఇద్దరి మృతదేహాలుగా గుర్తింపు

**నల్లగొండ,జూన్ 22:** నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు - వ్యాప్తి చెందనున్న అంటు రోగాలు

- వర్షాకాలంలో ముంచుకొచ్చే సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి
- వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖలు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి







**మంథని నియోజక వర్గం, జూన్ 22, ప్రజావాణి:**వర్షాకాలం ప్రకృతికి కొత్త అందాలను తీసుకువస్తుంది. రైతులకళ్ళల్లో ఆనందం నింపుతుంది. పంటలకు ప్రాణం పోస్తుంది. ప్రాణకోటికి జీవం పోస్తుంది. వర్షాకాలం కొన్ని సందర్భాల్లో ప్రజలకు అనేక ఇబ్బందులను కూడా కలిగిస్తుంది. భారీ వర్షాలు, వరదలతో నీటి కాలుష్యం, అంటువ్యాధులు, దోమల పెరుగుదల వంటి సమస్యలు వర్షాకాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. పిల్లలు వర్షంలో ఆడుకోవడానికి ఆసక్తి చూపుతారు. కానీ ఎక్కువసేపు వర్షంలో తడవడం వల్ల జలుబు, జ్వరం, వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. తడిసిన బట్టలను వెంటనే మార్చాలి. బయట ఆహారం తినకుండా, శుభ్రమైన ఆహారం మాత్రమే ఇవ్వాలి. మరిగించిన నీటిని తాగించాలి. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. శిథిలావస్థకు చేరిన గదులలో తరగతులు నిర్వహించకూడదు. వర్షాకాలంలో అనారోగ్యానికి గురికాకుండా తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. వర్షాకాలంలో పెద్దలు కుటుంబ సభ్యులఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ఎందుకంటే నిల్వ నీటిలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. చికిత్స కన్నా నివారణ ముఖ్యం కాబట్టి దోమకాటుకు గురికాకుండా దోమతెరలు, మస్కిటో బిళ్ళలు, ఆలౌట్ వాడాలి. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండడం క్షేమదాయకం. కుటుంబ సభ్యులు మరియు చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితిని తరచుగా గమనిస్తూ ఉండాలి. త్రాగునీటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వర్షాకాలంలో వృద్ధులకు చలి, తేమ కారణంగా శ్వాసకోస సమస్యలు, కీళ్ల నొప్పులు పెరిగే అవకాశం ఉంటుంది, కాబట్టి వారి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి వేడి ఆహారంతో పాటు కాచి వడపోసిన త్రాగునీరు అందించాలి. సమయానికి మందులు అందివ్వాలి, వృద్ధులు వయోభారంతో నడవలేక జారీ పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇంటినేలను పొడిగా ఉంచుకోవాలి.

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరం**

వర్షాకాల ప్రారంభానికి ముందే విద్యుత్ శాఖ వారు విద్యుత్, తీగలు, కరెంట్ స్తంభాల నాణ్యతను పరిశీలించాలి. కరెంట్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలిగించాలి. ఆవాసాలకు దగ్గరగా ఉన్న స్తంభాల దగ్గర, ట్రాన్స్ ఫార్మర్ ల దగ్గర ప్లాస్టిక్ వైర్ల తో కంచెలు ఏర్పాటు చేయాలి. లోతట్టు ప్రాంతాలలో ఉన్న విద్యుత్ స్తంభాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో నివాసముండాలి. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం కూడా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి. వర్షాకాలం ప్రారంభానికి ముందే డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రం చేయాలి. మ్యానువల్లకు మూతలు బిగించాలి. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. వరదల సమయంలో సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి ఆహారం, తాగునీరు, వైద్యసేవలు అందించాలి. దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలి. పాడైన రోడ్లు, విద్యుత్ సౌకర్యాలను వెంటనే మరమ్మతు చేయాలి. ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవస్థను బలోపేతం చేయాలి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యమైన పత్రాలు, డబ్బులు, మందులు, భద్రంగా ఉంచుకోవాలి. ప్రజలు జాగ్రత్తలు పాటించడం, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించడం ద్వారా మాత్రమే వర్షాకాల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

# అధిక ఫీజుల వసూళ్లపై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించిన

- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (ప్రజావాణి)** గాడిపల్లి పరమేశ్వర్ మెడ్చల్-- మల్కాజిగిరి జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ వి నాయకులు మెడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇ ఓ )కి వినతిపత్రం సమర్పించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బి ఆర్ ఎస్ వి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించి, అధిక ఫీజుల వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ వి సంస్థ చేపట్టిన ఈ ప్రజా సమస్యకు పూర్తి మద్దతు ప్రకటించారు. విద్య హక్కు ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండాలని, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని ఆయన సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాల పరిరక్షణ కోసం బి ఆర్ ఎస్ చేపడుతున్న ఉద్యమాలకు తమ మద్దతు కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు బి ఆర్ ఎస్ వి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని పాత బస్టాండ్ ప్రాంతానికి కొత్త కళ





**మంథని నియోజక వర్గం, జూన్ 22, ప్రజావాణి:**ఇన్నాళ్లు నిర్మానుష్యంగా మారిన మంథని పాత బస్టాండ్ ప్రాంతం కొత్త కళను సంతరించుకుంది. కూరగాయలు, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నూతన భవన నిర్మాణానికి 8.14 కోట్ల నిధులతో సన్నాహాలు చేస్తున్నారు. ఈ తరుణంలో కూరగాయల మార్కెట్ ను బొక్కల వాగు కట్టపైకి తరలించారు. దీంతో ఇన్నాళ్లు కూరగాయల మార్కెట్లో కొనసాగిన కిరాణా, జనరల్ స్టోర్, టీ, టిఫిన్ సెంటర్లు పాత బస్టాండ్ ప్రాంతానికి తరలివచ్చాయి.
తద్వారా ఇక్కడ సందడి నెలకొంది.

**నిర్మానుష్యంగా మంథని కూరగాయల మార్కెట్**

మంథని పట్టణ పాత కూరగాయల మార్కెట్ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఇక్కడ రూ. 8.14 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక వెజ్, నాన్- వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. జనవరి 6న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దీనికి శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనుల నేపథ్యంలో వ్యాపారులను బొక్కలవాగు కట్టపైకి తరలించడంతో, ఎప్పుడూ రద్దీగా ఉండే పాత మార్కెట్ ప్రాంతం ఇప్పుడు బోసిపోయింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత సదుపాయాలు -- చెర్ల గోపులారం ఎంపీపీఎస్‌లో నోట్‌బుక్స్, విద్యా కిట్ల పంపిణీ



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :22** చెర్ల గోపులారం, జూన్ 22: విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా చెర్ల గోపులారం ఎంపీపీఎస్ (వీర్లా) పాఠశాలలో సోమవారం ప్రభుత్వ ఉచిత నోట్‌బుక్స్‌తో పాటు రోజువారీ అభ్యాసనకు అవసరమైన విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గారు మరియు ఉపాధ్యాయురాలు పద్మ గారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్‌లు, పెన్సిళ్లు, ఎరైజర్లు, స్కేల్‌లు, కంపాస్ బాక్స్‌లు తదితర విద్యా కిట్లను అందజేశారు. విద్యార్థులు చదువులో మరింత ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల విద్యా వనరులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తున్నాయని ఉపాధ్యాయులు వివరించారు అలాగే “బడి బాట” కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాల గురించి అవగాహన కల్పించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి విద్యలో రాణించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గారు, ఉపాధ్యాయురాలు పద్మ గార్ల సేవలను గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి వారు చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెంచడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా సాగింది. విద్యార్థులు కూడా ఉచితంగా అందించిన నోట్‌బుక్స్, విద్యా కిట్లు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు

# విద్యార్థుల భవిష్యత్తుకు అండగా సర్పంచ్ అనంత్ రెడ్డి - - గుంతపల్లి పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ.





**కొండాపూర్,(ప్రజావాణి ),జూన్ 22:**విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి తన సొంత నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రగతికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించాలనే ఉద్దేశంతో బ్యాగులను అందజేశామని పేర్కొన్నారు. అలాగే త్వరలోనే విద్యార్థులందరికీ షూస్, టైలు మరియు యూనిఫాంలను కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి గ్రామానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. “విద్యార్థుల అభివృద్ధే మా లక్ష్యం -- వారి భవిష్యత్తే మా బాధ్యత” అనే నినాదంతో విద్యారంగానికి తన వంతు సహకారం అందిస్తున్న సర్పంచ్ అనంత్ రెడ్డిని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మానవత్వం చాటిన సాయి రూప ట్రస్ట్: సిరిసిల్ల యువతికి ప్రాణదానం...!

- రక్తదానం చేసిన సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు.




**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -22 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సిద్ధంశెట్టి మాధురికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో, సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వేములవాడ సభ్యుడు వాసాల హరిప్రసాద్ ముందుకు వచ్చి రక్తదానం చేశారు. మానవత్వాన్ని చాటుతూ అత్యవసర సమయంలో స్పందించిన హరిప్రసాద్ సేవాభావాన్ని పలువురు అభినందించారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ట్రస్ట్ సభ్యులు సూచించారు. ఈ సందర్భంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, అవసరమైన వారికి ఎప్పటికప్పుడు సహాయం అందించేందుకు తమ ట్రస్ట్ కట్టుబడి ఉంటుందని తెలిపారు. రక్తదానం చేసిన వాసాల హరిప్రసాద్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ




**ఆర్మూర్ టౌన్, జూన్ 22(ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ప్రిన్సిపాల్ కె. సుభాష్ ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, 2026--27 విద్యా సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషనల్ సీటీ (ఇంగ్లీష్ మీడియం) కోర్సుల్లో అడ్మిషన్లు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, నరేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, రవి, చంద్రమోహన్, రామకృష్ణ, కృష్ణమోహన్, రెహమాన్, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విమర్శల హోరు ప్రజల సమస్యలు బేజారు



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** రాజకీయాల్లో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు ప్రతి విమర్శలు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయి అభివృద్ధి సంక్షేమ ప్రజా సమస్యలపై చర్చ జరపాల్సిన వేదికలు పరస్పర ఆరోపణలు రాజకీయదారులకు కేంద్ర బిందువులుగా మారుతున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు అయితే ఈ రాజకీయ పోరు లో ప్రజల అసలు సమస్య లు వెనుకబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రోడ్ల మరమ్మతులు తాగునీటి సరఫరా నీరు ఉద్యోగ సమస్య విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరగాల్సిన సమయంలో రాజకీయంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజలు వాపో తున్నారు రాజకీయ విమర్శలు సహజమే అయినప్పటికీ అవి ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా ఉండాలని సామాజిక వర్గాలుకూడా సూచిస్తున్నాయి రాజకీయ పార్టీల మధ్య ప్రజలు మాత్రం తమ సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నారు ప్రజల ఆశలు నెరవేరాలంటే రాజకీయ విమర్శల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలంటున్నారు

# ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జూన్ 2026** జగిత్యాల జిల్లా గుండ్లపల్లి చెందిన దేశవేని దివ్య అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 3,00,000 రూపాయల విలువ గల ౹ాజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.
ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు,హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఏజీహెచ్ఎస్ పాఠశాలలో నూతన హెచ్ఎం బాధ్యతల స్వీకారం:



**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్ , జూన్ 22:**అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఏజీహెచ్ఎస్ (AGHS) పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయురాలిగా కుర్సం నాగేంద్రమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.నూతన హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టిన కుర్సం నాగేంద్రమ్మ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ, నైతిక విలువల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల సహకారం కోరారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన హెచ్ఎంకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఆమె నాయకత్వంలో విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే పాఠశాలలో 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అడ్మిషన్లు కొనసాగుతున్నాయని హెచ్ఎం కుర్సం నాగేంద్రమ్మ తెలిపారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని ఆమె కోరారు.అదేవిధంగా, ఈ విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులను అభినందించారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని ఏజీహెచ్ఎస్ పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయురాలు కుర్సం నాగేంద్రమ్మ కి పలువురు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ధర్నా




**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :2** సంగారెడ్డి, జూన్ 22: విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజేష్, జిల్లా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల విద్యాభ్యాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమం విద్యార్థుల సమస్యలపై దృష్టి సారిస్తూ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు - సర్పంచ్ పగడాల



**ప్రజావాణి , దమ్మపేట, జూన్ 22:** వర్షాకాలంలో మురుగు కాలువల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, 12వ వార్డు సభ్యురాలు దాసరోజు సరిత రామారావు సోమవారం జే.సి.బి సహాయంతో 12వార్డు పరిధిలోని వీధుల్లో చెత్త, పూడిక తీయించి మురుగునీరు సక్రమంగా ప్రవహించే విధంగా డ్రెయిన్లు తీయించారు. వర్షాకాల వ్యాధులు మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, కలరా, శ్వాసకోశ అంటువ్యాధులు ఫ్లూ వంటివి కేసులు పంచాయతీ పరిధిలో నమోదు కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నాం అని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చిన్నశెట్టి గోపి, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు వ్యవసాయ శాఖ అధికారుల మర్యాదపూర్వక స్వాగతం



**మఠంపల్లి, జూన్ 22 (ప్రజావాణి ప్ర తి ని ధి ):** మఠంపల్లి మండలానికి నూతనంగా బదిలీపై విచ్చేసిన తహసీల్దార్ శ్రీమతి హరిప్రియ గారిని మండల వ్యవసాయ అధికారి బొల్లిశెట్టి శ్రీనివాస్ గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావ్యాంజలి, సునీత, త్రివేణి గార్లు మరియు కంప్యూటర్ నిర్వహణ సిబ్బంది జమీర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గారు ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మండల వ్యవసాయ పరిస్థితులు, విత్తనాలు మరియు ఎరువుల నిల్వలు, పంపిణీ ఏర్పాట్లు, రైతు భరోసా అమలు, పంట నమోదు ప్రక్రియ తదితర అంశాలను తహసీల్దార్ గారికి వివరించారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు.దీనికి స్పందించిన తహసీల్దార్ హరిప్రియ గారు మాట్లాడుతూ, మండల సమగ్ర అభివృద్ధికి రెవెన్యూ శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## ఇంటి స్థల వివాదంపై బైండోవర్ చర్యలు



**బెజ్జంకి,జూన్ 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన లింగాల లక్ష్మణ్ (63)సంవత్సరాలు, కు సంబంధించిన ఇంటి స్థల వివాదం నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం బైండోవర్ చర్యలు చేపట్టినట్లు బెజ్జంకి తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.వివాదం మరింత ముదరకుండా, గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత వివాదాలను ఘర్షణలకు దారితీయకుండా న్యాయపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అధికారులు చట్ట ప్రకారం అవసరమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు.

# పుష్కర కాల నరేంద్రమోడీ పాలన నిబద్ధత నిస్వార్థం అభిరుద్ధి

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్22**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండల ప్రధానకేంద్రం నందు బిజెపి మండల కమిటీ సమావేశం అధ్యక్షులు, కరక పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు, బిజెపి రాష్ట్ర నాయకులు, నోముల రామారావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యకులు, పాయం వెంకయ్య, పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం, 12ఏళ్ల నరేంద్ర మోదీ పాలన, మౌలిక రంగాలు, రక్షణ, వ్యవసాయం, పారిశ్రామిక, విద్యా, పేదల సంక్షేమం, అన్ని వర్గాలకుచేసిన అభివృద్ధి, పత్రికారంగం సోషల్ మీడియా ప్రతి గ్రామాలలో కరపత్రం పోస్టల్ రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని బిజెపి మండల శాఖ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడటం సామాన్యునికి ఉచిత జందన్ బ్యాంక్ ఖాతాలు 58.15 కోట్ల మందికి ఇవ్వడం 44 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు ఇవ్వడం 15.7 కోట్ల మందికి నీటి కులాయి కలెక్షన్లు 12 కోట్ల గృహ మరుగుదొడ్లు 12.46 కోట్ల మందికి ఉచిత ఉజ్వల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు 4 కోట్ల మందికి శాశ్వత ఇల్లు 2.9 కోట్ల మందికి సౌభాగ్య యోజన విద్యుత్ కరణ 9 కోట్ల మందికి అటల్ పెన్షన్ యోజన పిఎం స్వ





ని ది 61 లక్షల మహిళలకు వీధి దుకాణ రుణాలు కరోణ సమయం నుంచి 2027 వరకు 80 కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ ఉచితరేషన్ ఇవ్వడం మహిళలకు 33% రిజర్వేషన్ తలాక్ చట్టం రద్దు రామాలయం నిర్మాణం 370 ఆర్టికల్ రద్దు ప్రతి మారుమూల ప్రాంతాలకు రహదారులు అనుసంధానం రక్షణ రంగంలో 62% ఎగుమతులు స్వదేశీ పరిజ్ఞానంతో రక్షణ రంగా ఎగుమతులు రికార్డ్ స్థాయిలో 2.38424 కోట్లకు చేరడం 2014లో భారత్ తలసరి ఆదాయం 740920 నుంచి 2026 కు 2.05 32 కోట్లకు పెంచడం ప్రతి గ్రామానికి ఎలక్ట్రిసిటీ పునరుద్ధరణ ప్రతి ఇంటికి సోలార్ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ కనెక్షన్లు స్వదేశీ పరిజ్ఞానంతో చంద్రయాన్ 3 కోవిడ్ వ్యాక్సిన్ తయారీ ఇలా అన్ని రంగాలలో ప్రపంచ దేశాల పోటీని తట్టుకొని భారత్ ఐదవ స్థానంలో ఎదగడం ఇస్రో లాంటి సంస్థలు ప్రపంచంలోనే మొదటి స్థానానికి రావడం 12 ఏళ్ల పాలనలో అవినీతి లేని నిస్వార్థ పాలనందిస్తూ రానున్న కాలంలో భారత్ ను ప్రపంచ విశ్వ గురువుగా తీసుకువెళ్లడంలో నరేంద్ర మోడీ పాలన నిబద్ధతకు తాత్కాణం అని పత్రిక ముఖంగా తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమమునకు వి ఆర్. పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఓబిసి జిల్లా కార్యదర్శి రవి బి వివస్ నారాయణ గేద శ్రీను నోముల సత్యనారాయణ కారం ధారయ ఎడ్ల వెంకన్న తుర్లపాటి కృష్ణార్జునరావ్ మండల పదాధికారులు హాజరయ్యారు

# పేదవారి సొంతింటి కల నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**బెజ్జంకి,జూన్ 22 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో కొందరు లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో, వారి స్థానాల్లో అర్హులైన కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి మొత్తం 76 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బెజ్జంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదవారి సొంతింటి కలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర



ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వచ్చే నెల జూలైలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు.ఇప్పటివరకు మానకొండూరు నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఎంపీడీవో కడివెర్గు ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఏఈఈ రవళి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, జెల్లా ప్రభాకర్, అక్కరవేణి పోచయ్య, నారాయణరెడ్డి, రావుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై దుష్ప్రచారం!

- అవినీతి పరులతో ముడిపెట్టే కుట్రలపై ఆగ్రహం
- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జూన్ 2026**ప్రజాస్వామ్యలో రాజకీయంగా ఎదుర్కోలేకనే తమ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ విప్,కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక మున్నూరు కాపు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు మండిపడ్డారు.ప్రజల్లో ఆది శ్రీనివాస్ పై రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక రాజకీయ ప్రత్యర్థులు నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.ఒక సామాన్య కుటుంబం నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆది శ్రీనివాస్ తన కష్టంతో,ప్రజల సమస్యలపై నిరంతర పోరాటంతో ఈ స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు.ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా,డబ్బు, అధికార అండదండలు లేకుండా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన మహోన్నతమైన గుర్తింపు పొందారని అన్నారు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ధాన్యం అక్రమ రవాణా కేసును అడ్డం పెట్టుకుని కొందరు కావాలనే ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ పేరును వివాదంలోకి లాగేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ధాన్యం కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యుడు కాంగ్రెస్ నాయకుడు కావడమే తప్పు,ఆది శ్రీనివాస్‌కు ఆ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.అయినప్పటికీ ఆయన ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు అసత్య ప్రచారానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."చట్టం ముందు అందరూ సమానమే.ఎవరైనా తప్పు చేసి ఉంటే దర్యాప్తు సంస్థలు, న్యాయవ్యవస్థ తమ పని తాము చేసుకుంటాయి.కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రజా ప్రతినిధులను కేసులతో ముడిపెట్టడం రాజకీయ నీచ సంస్కృతికి నిదర్శనం" అని మధు ధ్వజమెత్తారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై జరుగుతున్న ఈ దుష్ప్రచారం ప్రజల్లో ఏమాత్రం ప్రభావం చూపదని వారు ధీమా వ్యక్తం చేశారు.రాజకీయ ప్రత్యర్థులు అసత్యాలను ఎంతగా ప్రచారం చేసినా అవి సత్యాలుగా మారవని,చివరకు నిజమే గెలుస్తుందని స్పష్టం చేశారు.బీసీ వర్గాలకు చెందిన యువ నాయకుడిగా ఆది శ్రీనివాస్ సాధించిన రాజకీయ ప్రాధాన్యత కొందరికి అసహనంగా మారిందని,అందుకే వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, అభివృద్ధి,ప్రజా సేవలతో ముందుకు సాగుతున్న తమ నాయకుడిపై చేస్తున్న కుట్రలను అదే స్థాయిలో తిప్పికొడతామని పేర్కొన్నారు."రాజకీయంగా ఎదుర్కోలేని వారు తప్పుడు ప్రచారాలు,వ్యక్తిగత దాడులు మానుకుని ప్రజా సమస్యలపై పోటీ పడాలనీ,ప్రజల తీర్పే అంతిమమని మధు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్యవాదులు,బీసీ సంఘాలు,కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తూ మీడియా,సోషల్ మీడియా వేదికల్లో వస్తున్న నిరాధార కథనాలను ప్రజలు నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ కు వినతి...

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అఫ్ ఇండియా సభ్యులు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 22** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం రోజు నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కుకూటపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని వివిధ ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం చేస్తున్న దోపిడీ అధిక స్కూల్ ఫీజులు , స్కూల్ లోనే పాఠ్య పుస్తకాలు , నోట్ బుక్కులు , స్టేషనరీ , టై , బ్యాడ్జ్ , షూస్ , సాక్స్ , స్కూల్ యూనిఫారం ఇలా ప్రతిదీ వారి వద్దనే కొనాలని , విద్యను ఒక వ్యాపారంగా చేస్తూ కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. దోపిడీని వ్యతి రేకించిన తల్లి దండ్రుల పిల్లలకు స్కూల్ అడ్మిషన్ ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారు. వారి స్కూలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు ఎదిరిస్తే





వారికీ టిసి ఇవ్వకుండా బెదిరిస్తున్నారు. జిల్లాలోని వలిగొండ మండల కేంద్రానికి చదువు కోవడానికి ఎదుల్లగూడెం గ్రామం నుండి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎదుల్ల గూడెం గ్రామ స్టేజి వద్ద నుంచి ఆర్టీసీ ఆర్డినరీ బస్సుతోపాటు ఏక్స్ ప్రెస్ బస్సులను కూడా ఆప గలరని విద్యార్థుల తరఫున కోరనైనది. ఇట్టి సమస్యలపై నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి , జిల్లా విద్యా శాఖధికారి బిక్షపతి లకు వినతి పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఐ.హెచ్.ఆర్. సి.ఐ సెక్రటరీ బిజ్జాల శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు జంపాల అంజయ్య , ఆకుల రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇటీకాల లావణ్య , పట్టణ అధ్యక్షురాలు రాణి , చీఫ్ అడ్వైసర్ గోనె జ్ఞానేశ్వరి , కమిటీ సభ్యులు రాజు , నగేష్ , జావెద్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

**● జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్.**




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 22**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ అన్నారు.సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గుండారంలో యాంటీ డ్రగ్ అవగాహన నిర్వహించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ మాట్లాడుతూ...నేటి యువత దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో ఏకాగ్రతతో ముందుకు సాగాలని సూచించారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలు క్షణిక ఆనందాన్ని కలిగించినప్పటికీ, అవి వ్యక్తిగత జీవితం, కుటుంబం,సమాజాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తాయని అన్నారు.డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు చదువుపై ఆసక్తి తగ్గిపోతుందని,భవిష్యత్తు అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు.విద్యార్థులు సోషల్ మీడియా,చెడు స్నేహాల ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని,ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల వినియోగానికి ప్రోత్సహించే వారిని గమనిస్తే వెంటనే అధ్యాపకులకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని ,క్రీడలు, పుస్తక పఠనం,సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కమాన్పూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఖలీల్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని తెలిపారు.యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండేందుకు పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని గుర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని కోరారు.హెడ్ కానిస్టేబుల్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకోవాలని,ఒత్తిడులు లేదా సమస్యలు ఎదురైనప్పుడు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యవంతమైన, విజయ వంతమైన జీవితాన్ని నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖలీల్ ఖాన్,హెడ్ కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుళ్లుదాసి సతీష్,శ్రీనాథ్,జాహ్నవి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**● 26న పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు.**
**● కొలిపాక సారయ్య, టిపియూఎస్,జిల్లా అధ్యక్షుడు పిలుపు.**



**పెద్దపల్లి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 22**తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం టిపియుఎస్ ఆధ్వర్యంలో ఈనెల 26న శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం రోజున హైదరాబాదులోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నారు.ఈ సదస్సుకు జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, సింగరేణి, ఎన్‌టిపిసి,అల్ట్రాటెక్,ఆర్టీసీ, ఎన్పిడిసిఎల్,అన్ని జాతీయ బ్యాంకులు,ఎల్ఐసి తదితర పబ్లిక్ సెక్టార్ సంస్థలలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిపియూఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కొనిపాక సారయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వేంకటేశ్వర్లు రాష్ట్ర సదస్సు కోసం అందజేసిన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సదస్సులో టిపియుఎస్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు,భవిష్యత్ కార్యాచరణ,పద్మశాలి ఉద్యోగుల సమస్యలు మొదలైన అంశాలను చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ గౌడ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు తాటికొండ శంకర్,ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ప్రాథమిక సభ్యులు ఆడెపు రవికుమార్,బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్ర కీలకం

**● ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి**






**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూన్ 22**మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం స్థానిక నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ శ్రీమతి ఎస్.డి. సమీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక మరియు ఆర్థిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం లక్ష్యాలు, బాలికల విద్య, భద్రత మరియు సాధికారత అంశాలపై వివరించారు.మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం అందుబాటులో ఉన్న చైల్డ్ హెల్ప్‌లైన్--1098, మహిళా హెల్ప్‌లైన్--181, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్--112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్--1930, దివ్యాంగుల హెల్ప్‌లైన్--14567 మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ హెల్ప్‌లైన్--14446 గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై చైతన్యం పెంపొందించేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" అంశంపై వ్యాసరచన మరియు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణం వంటి అంశాలపై తమ ఆలోచనలను వ్యక్తపరిచారు.

జెండర్ స్పెషలిస్ట్ పి.ప్రమీల మాట్లాడుతూ... నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యాలు, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం, బాలికల రక్షణ, విద్య మరియు సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఎంబీఏ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మానస మాట్లాడుతూ యువత తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని



మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అవగాహనా కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 5800 వద్దు 20000 పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలి

**● భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు,వినతిపత్రం**



**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జూన్ 2026** పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ 5800 వద్దు ఖాళీ ఉన్న 20వేల నోటిఫికేషన్ విడుదల చేయాలని భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు,వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో డీజీపీ గారు పోలీస్ శాఖలో 14 వేల పైచిలుకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదికలు పంపామని చెప్పినప్పటికీ గత నెల రోజుల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ ఉద్యోగాల 5800 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని చెప్పడం జరిగింది దీనివల్ల పోలీసు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది నిరుద్యోగులు నిరాశకు గురి అయ్యారని అన్నారు గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు ఉద్యోగం లక్ష్యంగా ఇంటిని విడిచిపెట్టి కోచింగ్ సెంటర్ లో ప్రిపేర్ అవుతూ వయసు దాటిపోతున్న నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నరాని వారిని నిరాశకు కృషి చేయకుండా పోలీస్ శాఖ తెలిపినటువంటి కాళీ ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు అలాగే జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని ఈ జీవో వల్ల కొన్ని జిల్లాలకే మేలు జరుగుతుందని మిగతా జిల్లాల అభ్యర్థులు నష్టపోతారనీ అన్నారు అలాగే వయోపరిమితి ఎస్సైకి 38 సంవత్సరాలుగా కానిస్టేబుల్ కు 36 సంవత్సరాలు గారు సడలింపు ఇవ్వాలని కోరారు ఎందుకంటే కరోనా టైం నుంచి ఇదే ఉద్యోగుల కోసం కష్టపడుతున్న నిరుద్యోగలకు చివరి అవకాశంగా వారికి వాయస్సు సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి పెద్ద ఎత్తున ఉద్యమం ఉదృతంగా ఎగిసిపడుతాదని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ మహేష్ మధు రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఉప సర్పంచ్ ల సమస్యల సాధనకై చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజావాణి శాయంపేట** మండలంలోని రాష్ట్రంలోని ఉపసర్పంచుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు మసికె కుమారస్వామి మరియు మండల ఉపసర్పంచుల ఆధ్వర్యంలో హాలో "ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల బలోపేతానికి తాము నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపసర్పంచులకు గౌరవ వేతనం పెంపు, అధికారిక గుర్తింపు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తగిన అధికారాల కల్పన వంటి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు.గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఉపసర్పంచులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ హక్కులు, అధికారాలు, సంక్షేమంపై ప్రభుత్వం సరైన దృష్టి సారించడం లేదని విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు తుడుం రాజు, దైనంపెల్లి సుమన్,లక్ష్మారెడ్డి,తిరుపతి రెడ్డి,నరేందర్,శ్రీనివాస్, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కి బూత్ స్థాయి కార్య కర్తలే ముఖ్య పాత్ర

**● బోడుప్పల్‌లో కాంగ్రెస్ బి ఎల్ ఏ ల ప్రత్యేక శిక్షణ**





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ( ప్రజావాణి) జూన్ 22** గాడిపల్లి పరమేశ్వర్ మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి కీలకమని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా బి ఎల్ ఏ లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అలాగే పార్టీ బలోపేతంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదల సేవల కొరకే లైన్స్ క్లబ్ పని చేయాలి

**● ఫాస్టెస్ట్ గవర్నర్ డాక్టర్ విజయ.**




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 22.**బీద పేద ప్రజల సేవ కొరకే లైన్స్ క్లబ్ పని చేయాలి అని లైన్స్ క్లబ్ ఫాస్టెస్ట్ గవర్నర్ డాక్టర్ విజయ అన్నారు. సోమవారం నూతన ఎన్నికైన కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ నాలుగోసారి ఏకగ్రీవంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ విజయకుమార్,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా డాక్టర్ విజయ,రేకులపల్లి ఫాస్టెస్ట్ గవర్నర్ వచ్చి ప్రమాణ స్వీకారం చేపించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లయన్స్ ఇంటర్నేషనల్ అంటేనే పేద వర్గాల అభ్యున్నత కొరకు పేదలకు సేవ కొరకే అని ఈ సందర్భంగా వారు అన్నారు. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు.లయన్స్ క్లబ్ కరోనా సమయంలో, అనేక విపత్తులకు ముందుండి సహాయ సహకారాలు అందించింది లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అన్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్పర్సన్ సోమారపు లావణ్య,జోనల్ చైర్పర్సన్ డాక్టర్ లక్ష్మీవాని,కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు చౌడవరపు లింగమూర్తి ,బొజ్జ రాజసాగర్,సోప్పరి సంతోష్ కుమార్,జబ్బార్ ఖాన్ , బండసాయి శంకర్,లగీ చెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల కొందరు అధికారులు సమయపాలన పాటించకుండా విధులకు హాజరు కాకపోవడం వల్ల ప్రజలు, గిరిజనులు, ఆదివాసీలు, విద్యార్థులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.**



**ప్రజావాణి రిపోర్టర్, ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్**ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించాల్సిన అధికారులు గైర్హాజరు కావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని, విధులకు హాజరుకాని అధికారులపై విచారణ జరిపి అవసరమైతే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఐటిడిఏ పీఓ వెంటనే స్పందించి ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని కోరారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజల సమస్యలను వినడంతో పాటు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజన బిడ్డలు, ఆదివాసీ సంఘాలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు మరియు విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం క్రమశిక్షణతో పనిచేయాలని వారు కోరారు.

# బొక్కల వాగు కట్టపై సులభ్ టాయిలెట్ కాంప్లెక్స్ ప్రారంభం





**మంథని నియోజకవర్గం, జూన్ 22, ప్రజావాణి:**బోయింగ్ ఇండియా, సులబ్ ఇంటర్ నేషన్,సీతా రామ సేవ సదన్ వారి సౌజన్యంతో బొక్కల వాగు కట్టపై నిర్మించిన ఆధునిక సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్‌ను మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని అన్నారు. బొక్కల వాగు కట్ట ప్రాంతంలో ఉన్న మార్కెట్ వ్యాపారులు, స్థానిక ప్రజలు మరియు సందర్శకులకు ఈ టాయిలెట్ కాంప్లెక్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక ప్రమాణాలతో ఈ మోడల్ సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్‌ను నిర్మించినట్లు పేర్కొన్నారు. దీనిని వినియోగించే ప్రజలు కూడా పరిశుభ్రతను పాటిస్తూ నిర్వహణ సిబ్బందికి సహకరించాలని కోరారు.అలాగే గోదావరి నది వద్ద మరో నూతన సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్‌లో కూడా ప్రజల సౌకర్యార్థం ఒక మోడల్ సులబ్ టాయిలెట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, మంథని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పోతరబోయిన శ్రీలత, లైశెట్టి రజిత, వేముల లక్ష్మి,యెల్లంకి వంశీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు,మార్కెట్ వ్యాపారులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీ హెల్పర్స్ టీచర్స్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 22:** గరిడేపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ ప్రైమరీ పీఎంసీ విద్యను మొత్తం రాష్ట్రంలో ఉన్న 4131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని లేనియెడల ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మా వినతిపత్రం ద్వారా తెలియజేస్తూ డిమాండ్ చేస్తున్నాము అన్నింటినీ పరిష్కారం చేయాలని లేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు టీచర్లు హెల్పర్లు అప్రమత్తమై టిఎమ్ ప్రైమరీ కేంద్రాలు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని యాకోబు కోరారు ఈ కార్యక్రమంలో త్రిపురం సరిత పెండెంలక్ష్మి మాతంగి మేరమ్మ పెండెంమంగమ్మ ఇలేంద్ర ధనలక్ష్మి మామిడి ఎంకమ్మ కుమ్మరి కుంట్ల లక్ష్మి అనంతుసదాలక్ష్మి గాలి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి లకు ఘన సన్మానం.

**నసురుల్లాబాద్ జూన్ 22 (ప్రజావాణి )** నస్రుల్లాబాద్ మండల పరిధిలో గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ఎంపీఓ సుబ్రహ్మణ్యం అన్నారు బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి లకు రాజేష్ రవి , ఎం సాయిలు కు నూతనంగా వచ్చిన కార్యదర్శులు నస్రుల్లాబాద్ పి మోహన్, మిర్జాపూర్ సాయి కృష్ణ, బసాయిపల్లి అనిల శుక్రవారం రోజున సన్మానం, స్వాగతం కార్యక్రమాలు నిర్వహించారు, అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పూలమాల శాల్వాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచత్ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,



# దరఖాస్తు పెట్టుకున్న ప్రతి గిరిజన విద్యార్థికి రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు కేటాయించాలి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 22 తెలంగాణ** గురుకుల. రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కోసం దరఖాస్తు పెట్టుకుంటున్న ప్రతి గిరిజన విద్యార్థికి సీట్లు ఇవ్వాలి తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్ అన్నారు గిరిజన విద్యార్థి హక్కుల విద్య వారి భవిష్యత్తు హక్కు గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల గిరిజన పిల్లల ఎదుగుదలకు బలమైన అడుగు ప్రతి అర్హత కలిగిన గిరిజన విద్యార్థికి సీట్లు కల్పించడం ప్రభుత్వ బాధ్యత ఎవరు వదిలిపెట్టరాదు ఒక గిరిజన విద్యార్థి కూడా సీటు లేక వెనకబడిపోతున్నాడు ప్రవేట్ పాఠశాల పిల్లల తల్లిదండ్రులు ఫీజులు కట్టని సోమత లేక గిరిజన విద్యార్థులు వెనుకబడి పోతున్నారు బ్యాక్ లాక్ లో ఉన్న గురుకుల సీట్లను విద్యార్థిని విద్యార్థులకు తక్షణమే వాళ్లను స్పాట్ కౌన్సిలింగ్లో ఇప్పించగలరని డిమాండ్ చేస్తున్నాను గుగులోతుఅంజి నాయక్ తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు

# మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ డి జలంధర్ రెడ్డి ని కలసిన బీఆర్ఎస్ నేతలు



**మేడిపల్లి జూన్ 22( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.జలంధర్ రెడ్డి ని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల, నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్,శ్యామల శ్రీనివాస్,జిలాని పాషా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణి లో దరఖాస్తులు 159 అర్జీల రాక



**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి** సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 159 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడమే మనందరి లక్ష్యం

- మాదకద్రవ్యాలను కొనుగోలు చేయడాన్ని సేవించడాన్ని ,అక్రమ రవాణాను వ్యతిరేకిద్దాం నిర్మూలన చేద్దాం
- పోటు వసంత లక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్
- కడియాల పద్మ అప్పయ్య గ్రామ పంచాయతీ సర్పంచ్

**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 22**యువకులు, పిల్లలు మాదక ద్రవ్యాలను సేవించటం వలన ఆరోగ్య సమస్యలతో పాటు, సామాజిక ఆర్థిక నష్టాలు సంభవించి కుటుంబ వ్యవస్థ కూడా చిన్నా భిన్నం అవుతోందని, కావున వాటికి మనందరం దూరం గా వుండాలని అంగన్వాడి సూపర్వైజర్ పోటు వసంత లక్ష్మి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య లు అన్నారు. గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు. సందర్భంగా జరిగిన కార్యక్రమం



లో ముందుగా నష ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించేవారికి అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు వస్తాయని ముఖ్యంగా గుండె జబ్బులు, మెదడు పని చేయక పోవడం, నాడీ వ్యవస్థ దెబ్బ తినడం, మరియు మానసిక రుగ్మతలు కూడా వస్తాయని వారు అన్నారు మరియు సామాజికంగా కూడా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యంగా కుటుంబంలో భార్యాభర్తల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు వచ్చి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం కూడా ఉన్నదని వారు అన్నారు.మత్తుకు బానిసలు అయిన వారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా,దొంగతనాలు చేయడం,మత్తులో ఉండి తాము ఏమి చేస్తున్నామో,అర్థం కాక హింసాత్మక చర్యలకు పాల్పడం పరిపాటిగా మారిందని,దీనివలన నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు యువకులతో పాటు అందరూ కూడా మాదక ద్రవ్యాలు సేవించకుండా,వాటికి దూరంగా ఉంటే, సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండటం పాటు,వారి కుటుంబాలు కూడా మంచిగా ఉంటాయని, సమాజానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూ. పిచ్చయ్య, k. బాల సైదిరెడ్డి,అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ జంగం అనిత అమరారపు సత్యవతి, మధుసూదన్, సజ్జన్, వెంకటేశ్వర్లు, జనార్దన్, అమలారాణి, నాగయ్య, గోవిందయ్య, ఏడుకొండలు, మధు,గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 22 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజావాణి** కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోపు చర్యలు పూర్తి చేయాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వివరాలను తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వినతులను పంపిస్తూ తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణిలో మహిళా మరియు శిశు , వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, కార్మిక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వైద్య ఆరోగ్య





శాఖ, ఇంటర్మీడియట్, వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ, డీఆర్‌డీఓ తదితర శాఖలకు సంబంధించిన వినతులు అందాయి.జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 57 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో జిల్లా కలెక్టరేట్‌లో 34, సంగారెడ్డి డివిజన్‌లో 12, ఆందోల్ డివిజన్‌లో 0, నారాయణఖేడ్ డివిజన్‌లో 1, జహీరాబాద్ డివిజన్‌లో 10 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులకు న్యాయ సహాయము అందిస్తుంది..

- లేబర్ యూనియన్ ఆఫీసులో న్యా యవిజ్ఞాన సదస్సు లో జిల్లా అదనపు జడ్జి కె హరిబాబు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** జిల్లా న్యాయ సేవ సంస్థ అధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు సోమవారం లేబర్ యూనియన్ ఆఫీసులో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి మరియు అదనపు జడ్జి అయిన కె .హరిబాబు పలాసలో పలు అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అసంఘటిత కార్మికులకు న్యాయసహాయం మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే వివిధ సదుపాయాలను గురించి కార్మికులను చైతన్యవంతం చేయడానికి కాష్యూ లేబర్ యూనియన్ ఆఫీసులో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి హరిబాబు మాట్లాడుతూ ఈ శ్రామిక్ యాప్ ద్వారా ప్రతి ఒక కార్మికుడు కార్మిక శాఖ అధికారి వారి సహకారంతో ప్రభుత్వం అందించే పథకాలు తెలుసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రమాద బీమా ను కూడా చేసుకొని ఎవరికైనా ప్రమాదం జరిగినట్లయితే నష్టపరిహారం కూడా పొందవచ్చు అని తెలియజేశారు. ఒకవేళ ఏ కార్మికుడైన అనుకోకుండా ప్రమాదం లో మరణించిన చో వారి కుటుంబాలకు నష్ట పరిహారం అందుతుందని తెలియజేశారు .మరియు షెడ్యూల్ క్యాస్ట్, తెగలకు మానసిక వికలాంగులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి అందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని



ఉచిత న్యాయ సహాయానికై 15100 నెంబర్కు సంప్రదించవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో లేబర్ ఆఫీసర్ విజయ్ కుమార్, కాశీబుగ్గ ఎస్ఐ సునీల్, లేబర్ యూనియన్ నాయకులు అందరికి కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం ఆయన స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు అక్కడ విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ వారికి అందిస్తున్న వసతి, భోజనం, వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం జూనియర్సివిల్ జడ్జి కోర్టు సందర్శించి అక్కడ న్యాయవాదులతోనూ మరియు పోలీస్ ఆఫీసర్ తోను ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారితోను ప్రత్యేక సమావేశం నిర్వహించి వచ్చే నెల జరగబోయే జాతీయలోక్ ఆదాలత్ లో తమవంతు పాత్ర పోషించి కక్షిదారులతో తో





మాట్లాడి కేసులు రాజుకి తమ వంతు సహకారం అందించాలని సీనియర్ సివిల్ జడ్జి. కె.హరిబాబు మరియు జూనియర్ సివిల్ జడ్జి యూ. మాధురి తెలియజేశారు .ఈ కార్యక్రమం లో న్యాయవాదులు పోలీసులు పాల్గొన్నారు..

# ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా ప్రజా ప్రతినిధులు సహకరించాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్22 ( ప్రజావాణి)** గాడిపల్లి పరమేశ్వర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.బిఎల్ఓలు, బిఎల్ఎలు ఎన్యూమరేషన్ ఫారాలు ప్రతి ఇంటికి అందించేలా అన్ని పార్టీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలు ఇంటింటికి అందించేలా చూడాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయ్యేందుకు బిఎల్ఓలకు, బిఎల్ఎలకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఎలక్టరోల్ లిస్టు లోమ్యాపింగ్ కాని ఓటర్లు 1987 ముందుగా జన్మించిన వారు గుర్తింపు (SSC, Inter memo, caste certificate) 1987 నుండి 2004 మధ్య జన్మించిన వారు తల్లి/తండ్రిది గుర్తింపు, 2004 తరువాత జన్మించిన వారు తల్లి, తండ్రులు ఇద్దరి గుర్తింపు కాపీలు జత చేసి బిఎల్ఓలు, బిఎల్ఎలు ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోవాలని, మ్యాపింగ్ అయిన వాళ్లు సంతకం చేసి ఇస్తే చాలాని కలెక్టర్ వివరించారు. రెండు చోట్ల డబుల్ ఎన్రోల్ మెంట్ ఉన్న ఓటర్ల నోటీసులు జారీ చేసి, వారి అభ్యర్థన మేరకు ఒకచోట మాత్రమే ఉండేలా చూడాలన్నారు. ప్రతిరోజు సుమారు 30 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని, ఫారాలు పూర్తి చేసి అందించేందుకు ఒక వారం గడువు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖిల్లాను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం...

- భువనగిరి ఖిల్లా అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి.
- కొండపైన జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష.
- 2047 నాటికి తెలంగాణ ను అంతర్జాతీయ స్థాయి పర్యటక కేంద్రంగా మారుస్తాం.
- ఖిల్లా చుట్టూ రూప్ వే..హోటల్..పార్కింగ్..రెస్ట్ రూమ్..చిల్డ్రన్ ప్లే..గార్డెన్ లు పర్యాటకులకు మౌలిక సదుపాయాలు.
- స్వదేశ్ దర్శన్ స్కీం 2.0 వ్యయంతో రూ.56.81 కోట్ల అంచనాతో అభివృద్ధి.
- పగలు రాత్రి పనులు చేపట్టాలి..అక్టోబర్ 2 నాటికి పనులు పూర్తి చేయాలి.
- యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 22** భువనగిరి కోట పర్యాటక అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిశ, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , పురావస్తు శాఖ డైరెక్టర్ డా. అర్జున రావు , అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
సోమవారం రోజు భువనగిరి లో కోట క్రింద రోప్ వే , హోటల్ నిర్మాణం , పర్యాటకులకు మౌలిక సదు పాయాలు , కొండ పైన జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.
అధికారులు , అక్కడ అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతి నిధులతో మంత్రి మాట్లాడారు. వివిధ విభాగాల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతి పై మంత్రి ఆరా తీశారు. పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని అసహనం వ్యక్తం చేశారు.కొండ క్రింద (లోయర్ స్టేషన్ లో) రోప్ వే నిర్మాణం , హోటల్ , పార్కింగ్ , రెస్ట్ రూమ్స్ , చిల్డ్రన్ ప్లే ఏరియా , రాక్ గార్డెన్ కు విద్యుత్ దీపాల అలంకరణ , కొండపైన (అప్పర్ స్టేషన్) కోట పున రుద్ధరణ , వాటర్ బాడీస్ బ్యూటిఫికేషన్ , కేఫే టెరియా , కోట చరిత్రని తెలియజేయడానికి ఇంటర్ప్రిటేషన్ సెంటర్ , మెట్ల పునరుద్ధరణ , ఎంట్రన్స్ ప్లాజా , టికెట్ కౌంటర్ , వెయిటింగ్ లాంజ్ , రెస్టారెంట్ , పర్యాటకులకు మౌలిక సదుపాయాల పై సుదీర్ఘంగా చర్చించారు. భువనగిరి ఖిల్లాను అత్యంత ఆధునీకరణ చేస్తున్నాం. కోట వైభవం ఉట్టిపడేలా దీనిని తీర్చి దిద్దుతున్నాం. అక్టోబర్ 2 నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. పగలు , రాత్రి పనులు చేపట్టాలని ఆదేశించారు.
అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.గత పాలకులు పర్యాటకాన్ని నిర్లక్ష్యం చేశారు. కనీస వసతులు కూడా కల్పించలేదు. నూతన పర్యాటక విధానాన్ని తీసుకువచ్చి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణను దేశంలోనే అత్యంత ప్రాధాన్య పర్యాటక గమ్య స్థానంగా తీర్చిదిద్దడం , పర్యాటకం ద్వారా సంపద సృష్టి , ఉద్యోగ ఉపాధి కల్పన లక్ష్యంగా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి తెలంగాణను అంతర్జాతీయ స్థాయి ఆధాత్మిక, ారసత్వ సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. యాదాద్రి , భువనగిరి కోట , కొలను పాకలను అనుసంధానిస్తూ సమగ్ర ఆధ్యాత్మిక– వారసత్వ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడు తోంది. తెలంగాణలోనే కాకుండా , భారతదేశం మొత్తంలోనే అత్యంత విశిష్టమైన బౌద్ధ వారసత్వ క్షేత్రాల పరిరక్షణ , పున రుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దేశ , విదేశీ పర్యాటకులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.స్వదేశ్ దర్శన్ స్కీమ్ 2.0 కింద వ్యయం రూ. 56.81 కోట్ల అంచనా వ్యయంతో భువనగిరి ఖిల్లాను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం. వార సత్వ పరిరక్షణ , ఆధునిక సదుపాయాలు , పర్యాటక అనుభవాల మెరుగుదల , రోప్ వే ఏర్పాటు ద్వారా పర్యాటకుల సంఖ్య పెరుగు తుంది. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తెలంగాణ ప్రజలు మద్దతు తెలపాలి. కనీసం నెలకు రెండు సార్లు పర్యాటక ప్రాంతాలను సందర్శించి , తెలంగాణ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని కోరారు. కుటుంబంతో ఆహ్లాదంగా గడపడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఆలోచన విధానం మెరుగు పడుతుందని అన్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లడుతూ రోప్ వే పనుల పరిశీలన పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడే భువనగిరి ఖిల్లా రోప్ వే పనుల ప్రగతిని వారు ప్రత్యేకంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కోట పరిసరాల్లో ప్రస్తుతం కొన సాగుతున్న వివిధ పర్యాటక రంగ అభివృద్ధి పనులను , మౌలిక వసతుల కల్పనను వారు నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ మాట్లాడుతూ భువనగిరి కోటను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న రోప్ వే పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని అన్నారు. భువనగిరి నియోజకవర్గ పరిధిలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి , ఆధునిక వసతుల కల్పనకు పెద్దపీట వేసేలా తమ వంతు పూర్తి సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాయిబాబా గౌడ్



**ఆర్మూర్ టౌన్, జూన్ 22(ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సాయిబాబా గౌడ్‌ను పార్టీ అధిష్ఠానం మరోసారి నియమించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గతంలో పార్టీ అధ్యక్షుడిగా చేసిన సేవలను గుర్తించి తనపై మరోసారి నమ్మకం ఉంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వినయ్ రెడ్డి, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి శాల ప్రసాద్, ఫయుం బాయ్ తదితరులు సాయిబాబా గౌడ్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# 1997-1998 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ







**చింతలపాలెం జూన్ 22 (ప్రజావాణి)** చింతలపాలెం మండల కేంద్రంలోని తమ్మారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు1997–1998 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బ్యాచ్ మరియు గ్రామ సర్పంచ్ కర్ణం హనుమయ్య తమ ఉదారతను చాటుకున్నారు పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి సురక్షితమైన అందించాలని ఉద్దేశంతో తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినారు మరియు పాఠ్యపుస్తకాలని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ చిలక శ్రీనివాస్ రెడ్డి చింతలపాలెం ఎస్సై పరమేష్ ఎం ఈ ఓ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీమియా గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి గ్రామ సర్పంచ్ కర్ణం హనుమయ్య ఉపసర్పంచ్ చీమల శంబిరెడ్డి పూర్వం విద్యార్థులుగ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, శంకర్, మృతి...



**బూర్గంపాడు మండలం ( మన ప్రజావాణి) ప్రతినిధి జూన్ 22...**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సపవాట్ . శంకర్ ( 45 ) సంవత్సరాలు,తెల్లవారుజామున పొలం దగ్గరికి వెళ్లి వస్తూ హఠాత్తుగా గుండెపోటు రావటంతో మృతి చెందారు.

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన
- సిద్ధిపేట రూరల్ సీఐ విద్యాసాగర్



**బెజ్జంకి,జూన్ 22 (ప్రజావాణి)**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం(జూన్ 26) సందర్భంగా ఈగిల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “సే నో టు డ్రగ్స్ -- సే యెస్ టు లైఫ్” కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిద్ధిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చి. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని,విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని, డ్రగ్స్ వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.”డ్రగ్స్ రహిత తెలంగాణ-- మన అందరి ధ్యేయం”, “నేను డ్రగ్స్ వ్యతిరేక సైనికుడిని (ఐఏఎం ఆంటీ -డ్రగ్ సోల్జర్స్ )” అనే సందేశాలను ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టాలని,డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబర్ లేదా 8712671111 వాట్సాప్ నంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు తెలంగాణ పోలీసు శాఖ కట్టుబడి ఉందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుళ్లు రమేష్, అంజయ్య, సైబర్ వారియర్ కానిస్టేబుల్ శ్రీనివాస్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాలోత్‌సంగీత, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మన కళాశాల గుండారం సిడి ఆవిష్కరణ




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 22.** కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మన కళాశాల గుండారం సీడీని మధ్యాహ్నం ఒంటిగంటకు ఆవిష్కరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల పేర్కొన్నారు.ఈ సీడీలో గుండారం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల వసతులు,విద్యా బోధన, ఉత్తీర్ణత శాతం,ల్యాబ్,వంటి సౌకర్యాలపై తీసిన సిడిని ఆవిష్కరించనున్నారు. సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ ఆధ్వర్యంలో కురుమ శ్రీనివాస్ కెమెరామెన్ గా పనిచేయగా,వ్యాఖ్యాతగా ప్రముఖ యాంకర్ న్యూస్ రీడర్ మేజిక్ రాజా చేయగా చంద్రపాల్ ఆధ్వర్యంలో ఎడిటింగ్ చేశారు.ఈ సిడి ఆవిష్కరణ గాను ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, స్థానిక సర్పంచ్ జంగిలి పోచాలు,లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి తదితరులు కోరడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

- మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్



**పరకాల జూన్ 22 (ప్రభాతవార్త )**ప్రయివేట్ పాఠశాలు వద్దని.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దని పరకాల పరపాలక సంఘం చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసిబడి బాట ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తు విద్యార్థులకు మెరుగైన జీవన విధానానికి తొడపాడు తుందన్నారు. పిల్లల తల్లి తండ్రులు పక్క ఉన్న వారిని చూస్తూ వీరికి స్థోమత లేకున్నా అప్పులు చేసి మరి ప్రయివేట్ బడుల్లో చేర్పించి, చివరకు వారి చదువు పూర్తి కాకుండానే మానేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.చదువులో కూడ ప్రయివేట్ కు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్న కొందరు తల్లి తండ్రులు ప్రయివేట్ పాఠశాలలో చేర్పించి అప్పుల పాలవుతున్నారని అన్నారు.ప్రయివేట్ విద్య కు చేసే ఖర్చు, అదా చేస్తే అమ్మాయిలకు పెండ్లికి, అబ్బాయిలకు బిజినెస్ కు ఉపయోగ పడుతుందన్నారు. ప్రయివేట్ లో చదివిన విద్యార్థులు మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్య చేసుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ధైర్యం పేరుతుందన్నారు.విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తో పాటు, త్వరలో బ్రేక్ ఫాస్ట్, అందించడం జరుగుతుందన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను ఉచితంగానే అందిస్తున్నారని, వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,మాజీ చైర్మన్ సోదా అనిత–రామకృష్ణ,కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్,అల్లే దశరథం,సుదమల్ల రమేష్,గూడెల్లి సదన్ కుమార్,పాలకుర్తి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి,మంద నాగరాజు పసుల రమేష్,బొచ్చు సాల్మన్,మేరుగు శ్రీశైలం,మార్క రఘుపతిగౌడ్ ,నల్లెల్ల అనిల్,సోషల్ మీడియాఇంచార్జి గడ్డం శివకుమార్,అజయ్, చిరంజీవి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ముంజం ఆనంద్ కుమార్



**కొముర౦భీమ్, జూన్ 22, (ప్రజవాణి):** మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 20, 21, 22 తేదీల్లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (AIAWU) రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముంజం ఆనంద్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం జిల్లా వ్యవసాయ కార్మిక ఉద్యమానికి గర్వకారణమని జిల్లా నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ కార్మికుల హక్కుల సాధన, భూమిలేని పేదల సంక్షేమం కోసం కామ్రేడ్ ముంజం ఆనంద్ కుమార్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం ద్వారా జిల్లా ప్రజల సమస్యలను రాష్ట్ర స్థాయిలో మరింత బలంగా ప్రస్తావించే అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ముంజం ఆనంద్ కుమార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధనలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సాయిబాబా దేవాలయ ప్రతిష్టలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే







**చిలుకూరు జూన్22(ప్రజావాణి):**చిలుకూరు మండలం చెన్నారిగూడెం గ్రామంలో సాయిబాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా బాబా విగ్రహాన్ని ప్రతిష్టించి దేవునిగా ఆరాధించడం మతసామరస్యానికి ప్రతిక అని కమిటీసభ్యులను కొనియాడి, అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న యువతీ యువకులను, గ్రామస్తులను అభినందించారు దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు తదనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక లింగరాజు, మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు గంట శీను, పుట్టపాక కొండయ్య, జోనబోయిన బిక్షం, కమిటీ సభ్యులు కమతం బుచ్చమ్మ, లక్ష్మి , సంపతి వెంకన్న, కోటయ్య గ్రామ పెద్దలు, యువతియువకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్న అన్నదాతలు




**బెజ్జంకి,జూన్ 22 (ప్రజావాణి)**ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఆయా గ్రామాలలోనీ పత్తి, వరి, మొక్క జొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు.పొలాలను దున్ని, విత్తనాలు సిద్ధం చేసుకున్న అన్నదాతలు వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు.సకాలంలో వర్షాలు కురిస్తేనే పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగు ప్రారంభించగలమని రైతులు చెబుతున్నారు. వర్షాలు మరింత ఆలస్యమైతే విత్తనాల నాటకం ఆలస్యమై దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణ పరిస్థితులు త్వరగా ఏర్పడి మంచి వర్షాలు కురవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం కూడా వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రస్తుతం బెజ్జంకి మండలంలోని అన్నదాతల ఆశలన్నీ వానదేవుడిపైనే నిలిచాయి. నల్లని మేఘాలు కమ్ముకుని విస్తారంగా వర్షాలు కురిసి ఖరీఫ్ సీజన్ విజయవంతం కావాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు.

## హుండీల లెక్కింపు





**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 22 ( ప్రజావాణి )**ఈ రోజు (22.06.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,45,55,035 /-లు నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (26.05.2026 నుండి 21.06.2026 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 127 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 680 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 392 - యుఎస్ఏ డాలర్లు, 10,105 -- యు.ఏ.ఇ దిర్హమ్స్, 17 - సౌది రియాల్స్, 38- సింగపూర్ డాలర్లు, 5 -- ఇంగ్లాండు పౌండ్స్ , 18-- మలేషియా రింగిట్స్ , 160-- ఆస్ట్రేలియా డాలర్లు, 40 -- యూరోస్, 10 -- కెనడా డాలర్లు, 11 -- కత్తారు రియాల్స్, 3 -- ఓమన్ రియాల్స్, 100 - ఓమన్ బైసాలుమొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపును ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి జి. లక్ష్మేశ్వరి, శ్రీమతి జి. గంగమ్మ, శ్రీమతి కె. కాంతివర్ధిని, శ్రీ చిలువేరు కాశీనాథ్, శ్రీమతి ఉప్పుటూరి. సుబ్బలక్ష్మి, శ్రీమతి పి.యు. శివమ్మ, శ్రీమతి జి.శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, వాయుగండ్ల వెంకటేశ్వర్లు హుండీల లెక్కింపును పరిశీలించారు. అదేవిధంగా హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.

## లక్ష్మిపూర్ లో సామూహిక అక్షరాభ్యాసం

- **ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరానికి ఘన ప్రారంభం**



**బెజ్జంకి,జూన్ 22 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థులకు సోమవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి, పాఠశాల పాలకవర్గ సభ్యులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కిస కవిత మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 25 మంది విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి పిల్లలను చేర్పించిన తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టేలా నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.ప్రధానోపాధ్యాయులు ఎం.డి. షాబుద్దీన్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగాల అర్జున్, బోనగిరి మహేష్, లింగాల తిరుమల, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన పిలుపులో భాగంగా జూన్ 22 తేదీ ఈరోజుఈ కింది డిమాండ్లపై ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరిగింది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం**

అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన పిలుపులో భాగంగా జూన్ 22 తేదీ ఈరోజుఈ కింది డిమాండ్లపై ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరిగింది

భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని,రైతు భరోసా మొత్తంగా రైతు ఖాతాలో జమ చేయాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించే అమలు చేయాలని, యూరియా యాప్ ను తొలగించాలని .

అఖిల భారత కిసాన్ సభ ఇటీవల బుద్ధగయ-బీహార్ లో జరిగిన జాతీయ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా జూన్ 22, బూర్గంపాడు ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం తాసిల్దార్ కె ఆర్ కె వి.ప్రసాద్ కి ఇవ్వడం జరిగింది

50 కిలోల ఎరువుల బస్తా ధరలు విపరీతంగా పెరిగాయి.

1) కాంప్లెక్స్ (14-35-14)
పాత ధర రూ 1900 ఉంటే 2350 కి పెరిగింది.
2) కాంప్లెక్స్ (24-24-0)
పాత ధర 2000 ఉంటే 2300 కు పెరిగింది.
3) కాంప్లెక్స్ (10- 26 -26)
పాత ధర 1800 ఉంటే 2 150 రూపాయలకు పెరిగింది.
4) కాంప్లెక్స్ (16 -16- 16)
పాత ధర 1675 ఉంటే 2050 కి పెరిగింది.



5) కాంప్లెక్స్ (15 -15 -15-09) పాత ధర 1650 ఉంటే 1950 కి పెరిగింది.
6) కాంప్లెక్స్ (16 -20- 0 -13) పాత ధర 1400 ఉంటే 1750 రూపాయలు పెరిగింది.
7) ఎం ఓ పి పాత ధర 1850 రూపాయలు ఉంటే 1975 కు పెరిగింది.

పెంచిన ఎరువుల ధరలను ,డీజిల్ పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం వహించాలని, కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడానికి నికరమైన ప్రయత్నం కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది

--యూరియా యాప్ ను రద్దు చేయాలి.

---రైతు భరోసాను మొత్తంగా ఒకే దఫాలో అన్ని ఎకరాలకు జూన్ 30వ తారీఖున రైతు ఖాతాలో జమ చేయాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి.పంటల ఖర్చుకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలి.

---నకిలీ విత్తనాలను, నకిలీ పురుగుమందులను అమ్మే వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి శిక్షించాలి.

----పంటల రుణమాఫీ చేయాలి. రెండు లక్షలకు పైగా ఉన్న రుణాన్ని మాఫీ చేయాలి.

---రాష్ట్రస్థాయి పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలి. వాతావరణ అసమతుల్యత ఏర్పడిన పరిస్థితులలో గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంటల బీమా ను అమలు చేయాలి.

-- రైతులు పండించే ధాన్యానికి (సన్నాలు, దొడ్డు రకాల) బోనస్ ఇవ్వాలి.

---వ్యవసాయ అధికారులు మండల గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఏ విత్తనాలు వేసుకోవాలి ఏ సమయంలో వేసుకోవాలి విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ బూర్గంపాడు మండల కార్యదర్శి సబ్బం నాగేశ్వరావు పేరాల శ్రీనివాసరావు అలవాల సీతారాం రెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా రైతు సంఘం కార్యవర్గ సభ్యులుసిద్ధాపూ సుబ్బారెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు బర్ల వెంకటేశ్వర్లు దాసరి చారి మల్సూర్ లోక్ రెడ్డి శంకర్ రెడ్డి తోకల శీను కుంజా నాగరాజు సొల్లు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## “ఆలయ ఈవోపై చర్యలు తీసుకోవాలి”

- **“ప్రజావాణిలో ముత్యం ఫిర్యాదు”...!**

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -22 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.**వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో రమాదేవితో పాటు మరో 30 మంది ఆలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బీజేపీ కౌన్సిలర్లతో కలిసి మోచీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఇటీవల తనపై జరిగిన ఘటనను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి సంబంధిత అధికారులకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.ముత్యం మాట్లాడుతూ, తాను దళితుడిననే కారణంతో ఉద్దేశపూర్వకంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్వశక్తితో షాపు నిర్వహించుకుంటున్న తనపై ఆలయ ఈవో ఆదేశాలతో సుమారు 30 మంది ఆలయ సిబ్బంది దౌర్జన్యానికి దిగారని పేర్కొన్నారు. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా, గౌరవాన్ని కించపరిచేలా




వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంగళవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం 16వ వార్డు కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిని కులం పేరుతో దూషించడం ఏ అధికారికైనా తగదని అన్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అధికారి తన స్థాయిని మరిచి షాపు నిర్వాహకుడిపై దాడి చేయడం, సిబ్బందిని ప్రేరేపించడం సమంజసం కాదని విమర్శించారు.ఏదైనా అక్రమ నిర్మాణం లేదా ఆక్రమణ ఉందని భావిస్తే సంబంధిత శాఖల ద్వారా నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదని సూచించారు. దళితుడైన ముత్యంపై కక్షసాధింపు చర్యలకు బదులుగా ఆలయంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని కోరారు.క్యాలైన్లలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జాతర గ్రౌండ్‌లోని షాపుల నుంచి లక్షల రూపాయలు అద్దె రూపంలో వసూలు చేస్తున్నప్పటికీ, వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో దేవస్థానం విఫలమైందని ఆరోపించారు.ఇప్పటికైనా వ్యక్తిగత కక్షలకు తావులేకుండా విధి నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. జరిగిన ఘటనపై ఆలయ అధికారులు స్పందించి దళితుడైన ముత్యానికి క్షమాపణ చెప్పాలని బీజేపీ కౌన్సిలర్ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మైలారం శ్రీనివాస్, బిజెపి నాయకులు బోనాల శివ లక్ష్మీనారాయణ,ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలి

- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్**

**సమగ్ర ప్రజావాణి జూన్ 22. పుల్కల్ మండలం** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో తీవ్రఅవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పుల్కల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ అనంతరావు కులకర్ణి ని తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని మండల కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్ ఆరోపించారు.పిఎసిఎస్ కు వచ్చిన డీఏపీ ఎరువుల బస్తాల పంపిణీ లో చైర్మన్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆయన ధ్వజమెత్తారు.ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.సొసైటీకి వచ్చిన 100 బస్తాల డీఏపీ బస్తాలను చైర్మన్ తన అనుచరులకు అక్రమంగా పంచడమే కాకుండా, అందులో 50 బస్తాలను తన సొంత ఇంటికి తరలిస్తుండగా స్థానిక రైతులు, యువకులు ఆధారాలతో (ఫోటోలు, వీడియోలు) సహా పట్టుకున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.ఈ వ్యవహారంపై వ్యవసాయ శాఖ అధికారులు ఏడిఏ, ఏవో ఇప్పటికే ప్రాథమిక విచారణ జరిపి, సీఈఓ నాగయ్య కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారని పేర్కొన్నారు.ఇంత జరుగుతున్నా తన తప్పును ఒప్పుకోవాల్సింది పోయి, రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిపక్షాలపై దుమ్మెత్తి పోయడం ఎంతవరకు సమంజసం అన్నారు.సాధారణ రైతులపై చైర్మన్ నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే గ్రామానికి చెందిన ఇసోజిపేట నర్సింహులు అనే రైతు కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి, క్రియాశీలకంగా ఉంటున్నాడనే నెపంతో, అతనికి మంజూరైన ఇల్లు లోన్‌ను చైర్మన్ రద్దు చేయించారని శ్రీనివాస్ ధ్వజమెత్తారు.అంతేకాకుండా సొసైటీ బ్యాంకులో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని ఒకరు డిసిసిబి బ్యాంక్ లో, మరొకరిని పిఎసిఎస్ లో అటెండర్లుగా కొనసాగిస్తున్నారన్నారు. ఆ ఇద్దరు వ్యక్తులతోనే ప్రజల భూముల వివరాలను, ఖాతాల రహస్యం సమాచారాన్ని దొంగతనంగా సేకరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ ఇద్దరిని వెంటనే విధుల్లోంచి తొలగించాలన్నారు.గతంలో తాము సర్పంచ్ పదవికి పోటీ చేసిన సమయంలో 2019లో తీసుకున్న ఎల్.టి.ఎఫ్ రుణాన్ని, 2022 నాటికే వడ్డీతో సహా పూర్తిగా చెల్లించినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని బోయిని మానె మ్మ స్పష్టం చేశారు. మహిళనని చూడకుండా వాస్తవాలు చెప్పి పరువుకు భంగం కలిగించిన సొసైటీ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. వాస్తవాలు ఇలా ఉంటే, తమపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే పుల్కల్ గ్రామానికి చెందిన లస్కరి





ఆంజనేయులు 2011 పిఎసిఎస్ నుంచి లోను తీసుకుని వడ్డీతో సహా పూర్తిగా చెల్లించాడు.కానీ అతను కూడా లోను చెల్లించలేదని చెప్పడం అతని పరువుకు భంగం కలిగించడమేనన్నారు. ఇలా సంబంధం లేకుండా రైతుల పేర్లు బహిర్గతంగా చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు.అలాగే తాము పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతుంటే మాపై కూడా నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని బోయిని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సొసైటీ చైర్మన్ ముసుగులో






జరుగుతున్న ఈ అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బోయిన శ్రీనివాస్ హెచ్చరించారు. బాధ్యుడిపై చట్టపరంగా, శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకునేలా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# శ్రీకాకుళం జిల్లాలో ఎస్పి ఆదేశాలు మేరకు దొంగతనాల పై పోలీస్ డేగ కన్నుతో పర్యవేక్షణ జరుగుతుంది.

- వాహన బాదితులు పిర్యాదులు తో దర్యాప్తు చేసాం.
- 13 ద్విచక్ర వాహనాలను కాశీబుగ్గ పోలీస్ స్వాధీనము చేసుకున్నారు.
- వెల్లడి చేసిన జిల్లా అడిషనల్ క్రైమ్ ఏఎస్పీ శ్రీనివాసులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో దొంగ తనాలు పై జిల్లా పోలీస్ అధికారులు ఆదేశాలు మేరకు దొంగలు దోపిడిలుపై నిత్యము నిఘా నిత్యము పోరాటము చేస్తున్నామని జిల్లా క్రైమ్ ఏఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ చోరికి గురైన 13 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా క్రైమ్ ఏఎస్పీ శ్రీనివాసు రావు చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల దొంగతనానికి గురైన 13 ద్విచక్ర వాహనాలను కాశీబుగ్గ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ పి శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం కాశీబుగ్గలో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. పలాస మండలం కంబిరిగాం జంక్షన్ వద్ద కాశీబుగ్గ రామకృష్ణ వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా... పెదంచల గ్రామానికి చెందిన నాతమిరి రఘునాదన్(31) దొంగతనం చేసిన ఓ వాహనంతో పట్టుబడ్డాడు. అనంతరం తనదైన శైలిలో పోలీసులు విచారణ చేపట్టగా... వివిధ ప్రాంతాలలో దొంగతనానికి పాల్పడిన 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు కాగ ఇతనీ పై గతంలో 18 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపించిన సిఐ రామకృష్ణ తో పాటు ఎస్ఐ లు సునీల్, నరసింహామూర్తి సిబ్బందికి త్వరలో రివార్డులు అందజేస్తామన్నారు. అని చెప్పారు.

# పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఈనెల 26న 'చలో హైదరాబాద్' రాష్ట్ర స్థాయి సదస్సు
- రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 22** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయుఎస్ ) ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు రూపొందించిన 'చలో హైదరాబాద్' సదస్సు వాల్‌పోస్టర్‌ను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా టీపీయూఎస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో పాటు సింగరేణి, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, జాతీయ బ్యాంకులు, ఎల్ఐసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు, పద్మశాలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేట్ అధ్యక్షుడు గౌడ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు తాటికొండ శంకర్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ప్రాథమిక సభ్యులు ఆడెపు రవికుమార్, బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ నిర్వహణలో కేంద్రం ఘోర వైఫల్యం: విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం --

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- పేపర్ లీకేజీలు, ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు అనుమతి నిరాకరణపై ఆగ్రహం
- విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలు తీసుకోవాలని కేంద్రానికి డిమాండ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 22:** నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతోందని ఆయన మండిపడ్డారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని అన్నారు. ఒకసారి పరీక్ష రద్దు కావడంతో మళ్లీ నెలల తరబడి కష్టపడి సిద్ధమైన విద్యార్థులను కేవలం ఐదు లేదా పది నిమిషాలు ఆలస్యంగా వచ్చారనే కారణంతో పరీక్షకు అనుమతించకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. పేపర్ లీకేజీలను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం, మరోవైపు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కన్నీటి పర్యంతమైన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆవేదన ప్రభుత్వానికి శాపంగా మారుతుందని గడ్డం వంశీకృష్ణ హెచ్చరించారు. యువత ఆశయాలను గౌరవించి, వారి భవిష్యత్తును కాపాడేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఒకవైపు పుస్తకాల భారం.... మరోవైపు ఫీజుల భారం

- ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు ఎక్కడ..?
- అధికారుల మౌనంపై ఏ.ఐ.ఎస్.ఎఫ్ ప్రశ్నలు.
- అధిక ఫీజులపై వినతిపత్రల అందజేసిన చర్యలు శూన్యం.
- విద్యశాఖ అధికారులు వేంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్ డిమాండ్





**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాల విక్రయాలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు విద్యార్థులపై పుస్తకాల భారం, మరోవైపు పెరుగుతున్న ఫీజుల మోతతో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు మంద అనిల్, కుర్ర రాకేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల పట్టణం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిబంధన పిల్లలకు బుక్కులు అమ్ముతుండగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ...ఇటీవల ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించినప్పటికీ, సంబంధిత యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేదని వారు పేర్కొన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు నిర్దిష్ట దుకాణాల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పుస్తకాల విక్రయాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని తాము ప్రత్యక్షంగా గుర్తించామని ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో బోధన విధానం, పాఠ్యాంశాలపై తమకు ఉన్న అభ్యంతరాలను ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, పాఠ్యపుస్తకాల విక్రయాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్ డిమాండ్ చేశారు.

## యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి: చిలుకూరు ఎస్ఐ హనుమాన్ నాయక్





**చిలుకూరు జూన్22(ప్రజావాణి):** యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్ అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల బారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు,ఏఎస్ఐ వెంకటేశ్వరరావు ,హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ,కానిస్టేబుల్ సలీం,తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదవాలి

- యువత చదువుపై ఏకగ్రత పెంచుకోవాలి
- హుజూరాబాద్ ఏసిపి మాధవి






**జమ్మికుంట జూన్ 22 (ప్రజావాణి)** మత్తు పదార్థాలు వాడిన ప్రతి ఒక్కరి జీవితాన్ని నాశనం చేస్తాయని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. కరీంనగర్ జిల్లా సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మత్తు పదార్థాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా చదివి ప్రయోజకులు కావాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక గొప్ప ఆశయాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదవాలని అన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల వద్ద పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వాడకం కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. వత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుకు దగ్గరగా ఉంటే వృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్త్యాలపల్లి లో బెల్ట్ షాపుల నిషేధం.

- సర్పంచ్ వెంకటేష్ సాహసోపేత నిర్ణయం.



**నడికూడ,జూన్ 22(ప్రజా వాణి):** మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో బెల్ట్ షాపుల ను నిషేధిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూగ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల యువత మద్యానికి బానిసై వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామస్తులు, గ్రామపంచాయతీ తీర్మానం మేరకు నేటి నుండి అక్రమ మద్యం అమ్మకాలు, బెల్టు షాపుల నిర్వహణను నిషేధిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంతోషమే లక్ష్యంగా నేటి నుండి అక్రమ మద్యం అమ్మకాలు జరిపినట్లైతే 10000 రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపుల సమాచారం అందించిన వారికి 2000 నగదు బహుమతి ఇవ్వడంతోపాటు, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బెల్ట్ షాప్ ల వల్ల పేదలు, యువత తమ సంపాదనను మద్యంపై ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కల్తీ మద్యం అమ్మకాల వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, కుటుంబ కలహాలు, శాంతి భద్రతల సమస్య, రోడ్డు ప్రమాదాలు, యువత పెడదోవ పట్టే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామంలోని యువత, మహిళలు, ప్రజల సహకారంతో గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా మార్చేందుకు సహకరించాలని కోరారు.

## పెద్దపల్లి జిల్లాలో మొత్తం 64 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి రామగుండం** ప్రాజెక్టు -- 4 పోస్టులు పెద్దపల్లి ప్రాజెక్టు -- 17 పోస్టులు మంథని ప్రాజెక్టు -- 43 పోస్టులు ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు? మహిళా అభ్యర్థులు మాత్రమే. సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం లేదా మున్సిపల్ వార్డుకు చెందిన స్థానిక మహిళ అయి ఉండాలి. ఇంటర్‌మీడియట్ (10౦2) ఉత్తీర్ణులు అయి ఉండాలి. 01-07-2026 నాటికి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనలు వర్తిస్తాయి. వినికిడి లోపం ఉన్న (HH) అభ్యర్థులు, వినికిడి యంత్రం సహాయంతో వినగలిగితే దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు విధానం పూర్తిగా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేయాలి. వెబ్‌సైట్: https://mis.tgwdcw.nic.in చివరి తేదీ: జూలై 6, 2026 సాయంత్రం 5 గంటల వరకు. జత చేయాల్సిన పత్రాలు ఎస్ఎస్‌సీ మెమో (వయస్సు ధృవీకరణ) జనన ధృవీకరణ పత్రం నివాస ధృవీకరణ పత్రం ఇంటర్‌మీడియట్ సర్టిఫికెట్ కుల ధృవీకరణ పత్రం (వర్తిస్తే) దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ (వర్తిస్తే) అనాథ ధృవీకరణ పత్రం (వర్తిస్తే) గమనిక: కార్యాలయంలో లేదా ప్రజావాణిలో ఇచ్చే దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోరు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తారు. అవసరమైతే ఈ నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది.

# నాపై ఆరోపణలు చేయడం సరికాదు,



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్ భర్త భూతం తిరుపతి నాపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదు అని తెలిపారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైలారం గ్రామ ఉపసర్పంచ్ మసికే కుమారస్వామి గ్రామ అభివృద్ధికి అడ్డు పడుతున్నారని తెలిపారు. కొన్ని పత్రికల ద్వారా ఆయన చేసిన ఆరోపణలు అవాస్తవమని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీకి రైతుల సమస్యలకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రైతులకు సమస్యలు ఉంటే నేరుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సంబంధం లేని విషయాలతో రైతులకు ముడి పెట్టవద్దని కోరారు. చౌకబారు మాటలతో మమ్మల్ని బయటకు లాగడం అంత మంచిది కాదని అన్నారు. గతంలో జరిగిన విషయాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.మేము తప్పు చేసినట్టు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు.

# ఉద్యోగులకు వెంటనే హెల్త్ కార్డ్స్ అందించాలి

- టి.టి.యు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, దూస మధు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 22 జూన్ 2026** ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్(టి. టి. యు) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, దూస మధులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.. ఎంప్లాయ్ హెల్త్ ట్రస్ట్ ను ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించకపోవడంతో కార్పొరేట్ హాస్పిటల్స్ చికిత్స విషయంలో ఉద్యోగులతో సహకరించకపోవడంతో ఆర్థిక సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు..గత నెలలో ఉద్యోగుల మూల వేతనం నుండి 1.5 శాతం కోత విధించిన మరియు ఈ నెల వేతనంలో కూడా కోత విధించారని అయిన ప్రభుత్వం స్పష్టమహిన విధానాలను రూపొందించక పోవడం శోచనీయం అని అన్నారు. గత 15 రోజుల్లో పదుల సంఖ్యలో ఉద్యోగ,ఉపాధ్యాయులు వివిధ కారణాలతో మరణించారని వారి కుటుంబాలని కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.వెంటనే నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించి హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని కోరారు

# చెన్నారావుపేట నూతన కార్యదర్శికి సన్మానం



**చెన్నారావుపేట జూన్ 22 ప్రజావాణి** చెన్నారావుపేట గ్రామ నూతన పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుప్రజను సోమవారం సర్పంచ్ కంది శ్వేత-కృష్ణచైతన్య రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ మరియు పాలకవర్గ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్కరాజు, ఎల్లాగౌడ్, రమేష్, రాధిక, భారతి, ఐలయ్య మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో రూ.1.50 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు



**చెన్నారావుపేట జూన్ 22 ప్రజావాణి** :చెన్నారావుపేట గ్రామంలో వరుస దొంగతనాల నేపథ్యంలో ప్రజల భద్రతకై సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.?ఆమె తన స్వంత నిధులు రూ. 1,50,000 వ్యయంతో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల అదుపే లక్ష్యంగా మంగళవారం నుండి ఈ పనులు ప్రారంభం కానున్నాయి.?గ్రామములోని ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలలో ఈ కెమెరాలను అమర్చనున్నారు.?ఈ నిఘా వల్ల నేరగాళ్లలో భయం పెరిగి, అత్యవసర సమయాల్లో పోలీసులకు తగిన ఆధారాలు లభిస్తాయని సర్పంచ్ తెలిపారు.సురక్షితమైన చెన్నారావుపేట నిర్మాణమే తమ ధ్యేయమని, ప్రజల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలం కాపాడాలని డిప్యూటీ కమిషనర్‌కు బీజేపీ నాయకుల వినతి



**బొల్లారం,జూన్ 22 (ప్రజావాణి):** బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ (బీరప్ప బస్తీ)లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ బీజేపీ నాయకులు అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 284లోని 0.27 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం కేటాయించగా, ప్రస్తుతం ఆ స్థలం అన్యాక్రాంతానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణ స్థలాన్ని కబ్జాల నుంచి రక్షించి, యథాతథంగా పరిరక్షించాలని వినతిపత్రంలో కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ వెంటనే స్పందించి, సంబంధిత టౌన్ ప్లానింగ్ ఏసీపీకి స్థలంపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు బీజేపీ నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు జి. రాఘవేంద్ర రెడ్డి, బొల్లారం డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు వి. శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.అనంతరం జగనాధపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి టౌన్ పోలీసులు చాకచక్యంగా బైక్ చోరీ కేసును ఛేదించారు ఎస్ ఐ నరేష్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 22:** గత నెల 19వ తేదీన మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో పాత బజార్‌కు చెందిన తమ్మిశెట్టి రవీందర్ తన స్ప్లెండర్ ప్లస్ మోటార్‌సైకిల్‌పై శివాలయం వీధిలో ఉన్న తన అక్క ఇంటికి వెళ్లి వాహనాన్ని ఇంటి బయట పార్క్ చేశాడు. అనంతరం మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు బయటకు వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు తన బైక్‌ను అపహరించారని పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈరోజు మధ్యాహ్నం పెద్దపల్లి టౌన్ ఎస్‌ఐ కె. నరేష్ తన సిబ్బందితో కలిసి బంధంపల్లి ఫ్లైఓవర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, బోర్కుటి సంజీవ్ (తండ్రి: గంగారాం), నివాసం: మర్తిడి గ్రామం, బెజ్జూర్ మండలం, అనుమానాస్పదంగా బైక్‌పై వస్తూ పోలీసులను గమనించి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని వాహనానికి సంబంధించిన పత్రాలు పరిశీలించగా, బైక్‌ను చోరీ చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుంచి ఫిర్యాదుదారుడికి చెందిన స్ప్లెండర్ ప్లస్ మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు గతంలో బెజ్జూర్, సిర్పూర్ కాగజ్‌నగర్, సిరిసిల్ల, కరీంనగర్ ప్రాంతాల్లో కూడా చోరీలకు పాల్పడి జైలుశిక్ష అనుభవించినట్లు వెల్లడైంది.కేసును త్వరితగతిన ఛేదించి చోరీకి గురైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఎస్‌ఐ కె. నరేష్‌తో పాటు పోలీసు సిబ్బంది ప్రభాకర్, సతీష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

# మండల కమిటీలను త్వరగా పూర్తి చేయాలి...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డిసిసి అధ్యక్షుడు బీర్ల అయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జూన్ 22 (ఆదాబ్ హైదరాబాద్):** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య ఆయా మండలాల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీల ఏర్పాటు , గ్రామ శాఖల నియామకాలు , పార్టీ కార్యకలాపాల విస్తరణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ శాఖల నియామక ప్రక్రియను వేగ వంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ శాఖల నియామకాలు పూర్తయిన వెంటనే ఆయా మండలాల్లో మండల కమిటీ సభ్యుల నియామకాన్ని పూర్తి చేసి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని నాయకులకు ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసు కెళ్లేందుకు బలమైన సంస్థా గత వ్యవస్థ అవసరమని , గ్రామ కమిటీలు , మండల కమిటీలు పార్టీకి వెన్నె ముకలాంటివని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా నాయకులు , కార్య కర్తలు పని చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఓటర్ల గుర్తింపు ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించాలని , ప్రతి పోలింగ్ బూత్‌కు బాధ్యత గల నాయకులను గుర్తించి బూత్ ఏజెంట్ల వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామం , ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడు తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్య క్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లడంతో పాటు పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా నాయకులు సమన్వయంతో పనిచేయాలని బీర్ల అయిలయ్య పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు , ప్రజా ప్రతి నిధులు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి..

- జ్ఞాన నిలయాల్లో సరస్వతి దేవి కొలువుదీరడం శుభపరిణామం....
- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి..





**కోదాడ, జూన్ 22/ ప్రజావాణి** చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ఆలయాలైన పాఠశాలల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను, ఏకాగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, పాఠశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను, సభ్యులను ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఎంఈఓ సలీం షరీఫ్, ఓరుగంటి కిట్టు, స్థానిక కౌన్సిలర్ సైది బాబు, చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర్రావు, సతీష్, సాయి, ప్రసాద్, ఓరుగంటి రమాదేవి, యధా రాణి, నాగలక్ష్మి, స్వాతి, సత్య, విజయలక్ష్మి,రంగారావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు, వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఈదురుగాలుల పట్ల విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి
- రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 22:** వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా సహకార అధికారి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులతో వానాకాలం సీజన్‌పై ముందస్తు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో ఈదురుగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశమున్నందున విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని రైతులు, వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. నియోజకవర్గంలో అవసరమైన ప్రాంతాలను



గుర్తించి కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే పెద్దపల్లి పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నిర్మిస్తున్న బైపాస్ రహదారికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, అనువైన ప్రదేశాల్లోకి మార్చాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని, శాఖ అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించి రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో



ఉండాలని సూచించారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విత్తనాల విక్రయాలు నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడడంతో పాటు, డిజిటల్ ఎంట్రీలు, స్టాక్ వివరాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా సహకార అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, డీఈ రాజబ్రహ్మాచారి, ఏఈలు, ఏడీఈలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి --

- ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దసపల్లి జూన్ 22** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులపై కఠిన నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తగిన తరగతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థుల విద్య దెబ్బతింటోందని పేర్కొన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, స్టేషనరీ సామగ్రి సకాలంలో అందడం లేదని, మధ్యాహ్న భోజన నాణ్యతలో లోపాలు ఉన్నాయని, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాల పేరుతో అదనపు భారం మోపుతూ విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి...

- వివిధ ప్రాంతాల ప్రజల నుండి 94 అర్జీల స్వీకరణ.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 22** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 94 అర్జీలను స్వీకరించారు.



అందులో రెవిన్యూ శాఖ 63 , జిల్లా గ్రామీణభివృద్ధి 8 , మున్సిపాలిటీ 6 , సర్వే ల్యాండ్ 6 , జిల్లా పరిషత్ 2 , ఈఈ ఆర్ అండ్ బి 2 , విద్యా 2 , ఏ డి మైన్స్ , సంక్షేమ శాఖ , సోషల్



వెల్ఫేర్ , ఎక్సైజ్ , ప్రణాళికా శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కల్పనా , జడ్పీ సీఈవో శోభారాణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జమ్మికుంటరూరల్ సీఐ పులి వెంకట్‌కు ఘన సన్మానం

- టిఆర్పి జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్




**జమ్మికుంట జూన్ 22 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రూరల్ సీఐ పులి వెంకట్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా పూలమాల వేసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలుతెలిపారుజమ్మికుంట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందని కొత్త బాధ్యతల్లో సీఐ పులి వెంకట్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారుఅనంతరం సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా

- అవగాహన కార్యక్రమం
- డీ సి పి రాంరెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 22** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, గౌరవ తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ సూచనలతో పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పెద్దకాల్వలోని నోబెల్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పెద్దపల్లి డీసీపీ బి. రామిరెడ్డి, ఏసీపీ జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై




అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత




లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ ఎన్. మధుకర్, శ్వేతతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం.. విద్యార్థులకు సన్మానం



**ఆర్మూర్ టౌన్, జూన్ 22 (ప్రజావాణి):** ఆర్మూర్ మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. చేపూర్ గ్రామానికి చెందిన అమూల్య శ్రీనయ, పల్లె గ్రామానికి చెందిన అశ్రీత్‌లను పల్లె గ్రామ సర్పంచ్ పార్దేం మనిషా సంజీవ్, రంజిత్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. సర్పంచ్ తన సొంత నిధులతో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రామ్సన్, చేపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సరదా గంగాధర్, కార్యదర్శి ఆది శ్రీను, మాజీ ఉపాధ్యక్షుడు జోరిగే ధర్మయ్య, సాయిగౌడ్, కొంపల్లి సుధాకర్, కొంపల్లి భూమేష్, తోడపల్లి దేవరాజ్, పట్నం అశోక్, భోజేందర్, తిరుపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు బంద్

- మడిపల్లి గ్రామంలో ఎవరైనా మందు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
- గ్రామసర్పంచ్ పసుల తిరుమల వెంకటేష్ ఉప సర్పంచ్ శ్రీనాథ్ గ్రామస్తులు నిర్ణయం
- 01.07.2026 నుండి మన గ్రామంలో బెల్ట్ షాపులు ను మూసి వేయుటకు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించడం జరిగింది

**జమ్మికుంటజూన్ 22(ప్రజా వాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లిగ్రామంలో గ్రామ ప్రజలకు తెలియ చేయునది ఏమనగా 01.07.2026 నుండి మన గ్రామంలో బెల్ట్ షాపులు ను మూసి వేయుటకు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించడం అయినది ఇట్టి నిబంధనలకు ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయాలను జరుగుతే 10000 రూపాయలు జరిమానా విధించబడును బెల్టు షాపులు లో మద్యం విక్రయాలకు సంబంధించి సమాచారం తెలియజేసిన వారికి 2000 రూపాయలు బహుమతిగా ఇవ్వబడును నిషేధిస్తున్నట్లు గ్రామ సర్పంచ్. పసుల తిరుమలవెంకటేష్ ఉప సర్పంచ్. కస్తూరి శ్రీనాథ్. తెలిపారుఈసందర్భంగాఆయనమాట్లాడుతూగ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల యువత మద్యానికి బానిసై వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామస్తులు గ్రామపంచాయతీ తీర్మానం మేరకు నేటి నుండి అక్రమ మద్యం అమ్మకాలు, బెల్టు షాపుల నిర్వహణను నిషేధిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంతోషమే లక్ష్యంగా నేటి నుండి అక్రమ మద్యం అమ్మకాలు









జరిపినట్లైతే 10000 రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపుల సమాచారం అందించిన వారికి 2000 నగదు బహుమతి ఇవ్వడంతోపాటు, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బెల్ట్ షాప్ ల వల్ల పేదలు, యువత తమ సంపాదనను మద్యంపై ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కల్తీ మద్యం అమ్మకాల వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, కుటుంబ కలహాలు, శాంతి భద్రతల సమస్య, రోడ్డు ప్రమాదాలు యువత పెడదోవ పట్టే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామంలోని యువత, మహిళలు, ప్రజల సహకారంతో గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా మార్చేందుకు సహకరించాలని కోరారు గ్రామ సర్పంచ్ పసుల తిరుమల వెంకటేష్ ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ కార్యదర్శి అంజిరెడ్డివార్డు సభ్యులు బోనగాని సురేష్ గంగారపు సాయిరాం ఎండి హసీనా పసరగొండ శ్రీనివాస్ కళ్యాణి శేషీవాదన ఆంజనేయులు చంద్రమౌళి రాణి తీర్మానం చేసినారు గ్రామస్తులు పాల్గొన్నారు

# బాలవికాస ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**దంతాలపల్లిజూన్ 22 (ప్రజావాణి)** మండలంలోని నిదానపురం గ్రామం లో బాలవికాస ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. తొర్రూర్ మెడికేర్ హాస్పటల్ నుండి డాక్టర్ నరేష్ గారు హెల్త్ చెకప్ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ పూజ రేణుక జనార్దన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ నరేష్ గారు పెడదెబ్బ తీవ్రత



గురించి సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగింది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని వారు గుర్తు చేశారు ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని , కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత తమ వంతు ఉందని తెలియచెప్పారు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆహార లోపం నీటి సమస్య వల్ల ఎక్కువగా జబ్బులు వస్తున్నాయి కాబట్టి ఆహార అలవాట్లను పరిశుభ్రమైన వాతావరణాన్ని మంచి శుభ్రమైన నీటిని తాగడం వల్ల పరిసరాల పరిశు భ్రత పాటించడం వల్ల ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచవచ్చు మెడికల్ హాస్పిటల్ తరఫున ఎలాంటి టెస్టులైన చేయడం జరుగుతుంది .బీపీ షుగర్ టెస్టులు ఈరోజు నిర్వహించడం జరుగుతుంది. మిగతా టెస్టుల్లో హాస్పటల్ కి వచ్చిన వారికి 10% టెస్టుల్లో ఫ్రీ ,మెడిసిన్ లో కూడా 20% ఫ్రీ, అంబులెన్స్ 24 అవర్స్ సౌకర్యం కలదు. కాబట్టి మా సేవలను వినియోగించుకోవాలని చైర్మన్ రాములు గారు వివరించారు. డాక్టర్ కూడా 24 గంటలు అందుబాటులో ఉంటారు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి రేణుక జనార్దన్లు, బాలవికాస కోఆర్డినేటర్స్ సుకన్య, శోభ మరియు చైర్మన్ రాములు గారు హాస్పటల్ సిబ్బంది సాయి, శిరీష ,కీర్తి ,వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు సుధాకర్ ,నవీన్ ,నరాల మరియమ్మ, మంది లీడర్లు, సభ్యులు 135 మంది కి బీపీ షుగర్ టెస్టులు చేయడం, డాక్టర్ చెకప్ చేయించుకోవడం జరిగింది.

# దారి ఇవ్వమంటే మాజీ కార్పొరేటర్ దాడినా..?

● ప్రశ్నించిన యువకుడిపై దాడి.. బోడుప్పల్‌లో కలకలం



**మేడిపల్లి జూన్ 22 (మన ప్రజావాణి)** ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన మాజీ ప్రజాప్రతినిధి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన బోడుప్పల్‌లో కలకలం రేపింది. రోడ్డుపై అడ్డంగా నిలిపిన బైక్‌లను తొలగించి దారి ఇవ్వాలని కోరిన యువకుడిపై మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితుడు కౌడె వంశీ (29) తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం తన ఇంటికి కారులో వెళ్తుండగా ఆర్ఎన్ఎస్ కాలనీలోని మాజీ కార్పొరేటర్ నివాసం ఎదుట రోడ్డుపై బైక్‌లు అడ్డంగా నిలిపివుండటంతో వాటిని పక్కకు తీయాలని కోరాడు. అయితే దారి ఇవ్వాల్సిన చోట దౌర్జన్యానికి దిగిన మాజీ కార్పొరేటర్ వంశీపై దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనలో గాయపడిన వంశీ పోలీసులను ఆశ్రయించగా ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్డును ఆక్రమించడమే కాకుండా, దానిని ప్రశ్నించిన వ్యక్తిపై దాడి జరగడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి నుంచే ఇటువంటి ప్రవర్తన రావడం పట్ల కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

# విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత



**దేవరకొండ ప్రజావాణి ప్రతినిధి జూన్ 22:** గుడిపల్లి మండల పరిధిలోని చిలకమర్రి గ్రామంలో సోమవారం విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన మైలి యాదవరెడ్డి ఆవులను మేపడానికి గ్రామ శివారులోని గవ్వ పుష్పమ్మ పొలానికి తీసుకెళ్లాడు. ఓ ఆవు మేత మేసుకుంటూ కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లడంతో కరెంటు తీగ తగలి విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందింది. రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు యాదవ రెడ్డి కోరాడు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన



**రాయికల్: జూన్ 22(ప్రజావాణి)** ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థినులకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వడంతో పాటు 1908 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, గంగాజమున, నాగరాజు, పద్మజ, తిరుమల, వనిత, శ్రీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీస్ కళాబృందం సభ్యులు కమల్, ఇస్లావత్, గడ్డం రమేష్, హనుమంత్, సతీష్, సత్తయ్య, లక్ష్మణ్, కాంతయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రజక కార్పొరేషన్ చైర్మన్ డా దాసరిరాజు అజయ్ కుమార్‌కు శాలువాతో సత్కారం చేసినదేశిని కోటి



**జమ్మికుంట జూన్ 22 (ప్రజావాణి)** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రజక (వాషర్‌మెన్) కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా దాసరిరాజు అజయ్ కుమార్‌ను ఈరోజు ఆయన కార్యాలయంలో దేశిని కోటి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ తడక శ్రీకాంత్ పాల్గొన్నారు. డా దాసరిరాజు అజయ్ కుమార్ రజక వర్గాల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను కొనియాడుతూ ఆయనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందనిపేర్కొన్నారుఅనంతరం చైర్మన్ డా. దాసరిరాజు అజయ్ కుమార్‌ను పుష్పగుచ్ఛంతో అభినందించి ఆయన నాయకత్వంలో రజక కార్పొరేషన్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు

# వర్షాధార లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట జూన్ 22 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలో ఉదయం పూట కురిసిన వర్షానికి గాను హౌసింగ్ బోర్డ్ కాలనీ నుంచి అంబేద్కర్ కాలని మీదగా వచ్చేటటువంటి వరదనీరు డ్రైన్ పరిస్థితిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డులకు గాను వర్షాల కారణంగా నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలుపుతూ ఎక్కడ కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా పాలకవర్గం అనునిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు

# లయన్స్ క్లబ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 22** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా విచ్చేసిన జిల్లా మాజీ గవర్నర్ లయన్ డా.విజయ రేకులపల్లి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షురాలిగా డా.శరణ్య యాదవ్, కార్యదర్శిగా కాటం సత్యం, కోశాధికారిగా టి.వి. సురేష్ బాబు, ఉపాధ్యక్షుడిగా బుద్యార్థి బుచ్చన్నలతో పాటు వివిధ చైర్ పర్సన్‌లు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డా. విజయ రేకులపల్లి మాట్లాడుతూ... గత పాలకవర్గం సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసిందని, ఒకే సంవత్సరంలో 165 సేవా కార్యక్రమాలను నిర్వహించి 7,539 మంది లబ్ధిదారులకు సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా స్ఫూర్తితో నూతన పాలకవర్గం మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో నేత్రదానం చేసిన 22 మంది నేత్రదాతల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే



14 మంది నూతన సభ్యులను లయన్స్ క్లబ్‌లోకి ఆహ్వానించి సభ్యత్వ పత్రాలను అందజేశారు. నూతన అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ...తనపై ఉంచిన నమ్మకానికి క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకవర్గం చూపిన సేవా మార్గంలో ముందుకు సాగుతూ, విద్య, వైద్యం, పర్యావరణం, మానవతా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ క్లబ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జి.ఎస్.టి కోఆర్డినేటర్ సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ రామకిషన్, రీజనల్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జోనల్ చైర్మన్ భాస్కర్ రావు, వేల్పుల రమేష్, సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ చైర్ పర్సన్‌లు, మహిళా చైర్ పర్సన్‌లు, సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డు అందుకున్న ప్రముఖ వాగ్గేయకారుడు

● ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి ఫౌండర్ చైర్మన్ రామంచ భరత్

**జమ్మికుంట జూన్ 22 (ప్రజావాణి)** ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా ప్రవీణ్ సల్వాజీ గ్రూప్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ కళాభారతి లో నిర్వహించిన వరల్డ్ మ్యూజిక్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ప్రముఖ విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డును, కళా రంగంలో అనేక సామాజిక సాంస్కృతిక విప్లవోద్యమాల్లో తన రచనలతో తన మధురమైన గానంతో సుధీర్ఘంగా 30 సంవత్సరాలుగా ప్రజలను చైతన్యవైపు నడిపిస్తూ తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జ కట్టి గోసి గొంగడేసి పల్లె పల్లె తిరిగి లక్షలాది కోట్లాది మంది ప్రజలను యుద్ధం వైపు నడిపించి రాష్ట్రం సిద్ధించే వరకు అలుపెరుగని పోరాటం చేసి, కళా రంగంలో అశేషమైన కృషి చేసినందుకు గాను ప్రముఖ వాగ్గేయకారుడు రామంచ భరత్ కు ఈ అవార్డును అందజేశారుసకల కలల సాంస్కృతిక సంఘం ప్రవీణ్ శివాజీ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ గేయ రచయిత వరంగల్



శ్రీనివాస్ వాగ్గేయకరుడు తెల్లం మురళీ మధు మ్యూజిక్ డైరెక్టర్ జి ఎల్ నాందేవ్ నిర్వాహకులు ప్రవీణ్ సల్వాజి గారుల చేతుల మీదుగా విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డును అందుకున్నందుకు గర్వకారణం గా ఉందనిఈ అవార్డును నాకు అందించిన సకల కలల సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ సల్వాజీ గ్రూపు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను



# ప్రభుత్వం వెంటనే మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి..

● ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ), శ్రీకాకుళం జిల్లా

**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్రంలో మద్యం వినియోగం కారణంగా మహిళలు, పిల్లలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. మద్యం వల్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటుండటంతో పాటు మహిళలపై హింస, కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, మహిళల భద్రత, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. అలాగే అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి, బార్లు మరియు మద్యం దుకాణాలపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరింది. పలాస పట్టణంలో బార్ల నిర్వహణపై వస్తున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సంఘం డిమాండ్ చేసింది. మహిళల, పిల్లల భద్రత మరియు కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చింది.
జారీ చేసినవారు బతకల ఈశ్వరమ్మ, అధ్యక్షురాలుపోతనపల్లి కుసుమ, జిల్లా ప్రధాన కార్యదర్శిప్రగతిశీల మహిళా సంఘం ..







# కొలానుపాక ఆలయాన్ని స్మార్ట్ టెంపుల్‌గా తీర్చిదిద్దుతాం...

● సోమేశ్వరున్ని దర్శించుకున్న మంత్రి..ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు.
● పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 22** ప్రముఖ పుణ్యక్షేత్రం కొలానుపాక శ్రీ సోమేశ్వర స్వామివారిని పర్యాటక , సాంస్కృతిక , పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు సోమవారం రోజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర , పురావస్తు ప్రాధాన్యతను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొలానుపాక సోమేశ్వరాలయం తెలంగాణలో అత్యంత ప్రాచీన , చారిత్రక , ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన దేవాలయాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆలయాన్ని స్మార్ట్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు , ఆధునిక మౌలిక వసతులు , పరి శుభ్రత , డిజిటల్ సేవలు కల్పించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొలానుపాక సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు



మంత్రి ప్రకటించారు. ఈ నిధులతో ఆలయ పరిసరాల అభివృద్ధి , భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన , పర్యాటక మౌలిక వసతుల విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. కొలానుపాక ను ఆధ్యాత్మిక , వారసత్వ , పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు ,పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు , పురావస్తు శాఖ సంచాలకులు డాక్టర్ అర్జున్‌రావు , ఆలయ అధికారులు , ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కోహ్లి టెస్టుల్లోకి రీఎంట్రీ ఇస్తాడా..?



స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన టెస్ట్ క్రికెట్ రీఎంట్రీ వార్తలకు పూర్తిగా తెరదించాడు. తన వన్8 బ్రాండ్ షూ లాంచ్ ఈవెంట్‌లో హోస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. టెస్ట్ క్రికెట్‌తో తన పని అయిపోయిందని స్పష్టం చేశాడు. కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో చేసిన మొత్తం పరుగులు 9,230 కాగా, దానికి గుర్తుగా కొత్త షూ ధరను కూడా రూ. 9,230 గానే నిర్ణయించడం విశేషం. ప్రస్తుతం కోహ్లీ దృష్టి కేవలం వన్డే ఫార్మాట్ పైనే ఉంది. విరాట్ కోహ్లీ .. ప్రపంచ క్రికెట్‌లో పరిచయం అక్కర్లేని పేరు. ఎన్నో రికార్డులు అతడి సొంతం. ఛేజ్ మాస్టర్‌గా పేరుపొందిన విరాట్ కోహ్లీ.. భారత్‌కు ఎన్నో అపురూప విజయాలు అందించాడు. ప్రపంచ క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగింపు దశకు వచ్చింది. ఇప్పటికే టీ20, టెస్టులకు గుడ్ బై చెప్పేశాడు కోహ్లీ. కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ 2027 కోహ్లీ కెరీర్‌లో చివరి ఈవెంట్ అయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని వార్తలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌కే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కింగ్.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకుని మళ్లీ రీఎంట్రీ ఇస్తాడనే వార్తలు వస్తున్నాయి. అభిమానులు కూడా ఈ వార్తలు నిజం కావాలని కోరుకుంటున్నారు. అతడిలో ఇంకా క్రికెట్ ఉందని.. టెస్ట్ క్రికెట్‌కు అతడి అవసరం ఉందని పేర్కొంటున్నారు. అయితే ఇదే విషయంపై ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోహ్లీకి ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. ఇటీవల కోహ్లీ స్పోర్ట్స్ బ్రాడ్ వన్8 లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ బ్రాండ్‌లో ఓ షూ ధర రూ. 9,230గా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ సాధించిన పరుగులు సైతం 9,230 కావడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ హోస్ట్.. కోహ్లీని ఉద్దేశించి ఓ ప్రశ్న అడిగాడు. “విరాట్ మీరు ఇంకొన్ని రన్స్ చేసి.. ఆ షూ లాభాలు పెంచొచ్చు కదా” అని అడిగాడు. దీనికి కోహ్లీ “నేను తక్కువ ధరకే అమ్మేయడానికి ఇష్టపడతా. మీరు ఏదైతే అడుగుతున్నారో దానితో.. (టెస్ట్ క్రికెట్‌ను ఉద్దేశిస్తూ.. ) నా పని అయిపోయింది. థాంక్యూ” అని విరాట్ కోహ్లీ సమాధానమిచ్చాడు. కోహ్లీ సమాధానంతో అతడు మళ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఆడబోడనే విషయం స్పష్టమైంది. కోహ్లీ.. త్వరలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది.

# బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాలి

**• భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ సూచన**

ఆదివారం ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమిపై భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ స్పందిస్తూ.. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఒక చిన్న మార్పు చేయాలని సూచించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను 5వ స్థానానికి బదులుగా 4వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపించాలని, అలాగే జెమిమా రోడ్రిగ్స్‌ను 5వ స్థానంలో ఆడించాలని ఆమె ప్రతిపాదించారు. ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే భారత్ గ్రూప్–ఎ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని, సెమీఫైనల్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకునేదని, కానీ ఈ ఓటమితో ఇకపై టోర్నమెంట్‌లో భారత్‌కు తప్పులు చేసే అవకాశం లేదని మిథాలీ పేర్కొన్నారు. మిథాలీ రాజ్ మాట్లాడుతూ--- “భారత్‌కు ఇది నిరాశాజనకమైన మ్యాచ్. ఈ మ్యాచ్ గెలిచి ఉంటే పట్టికలో అగ్రస్థానంలో నిలిచేవారు. కానీ ఇప్పుడు సెమీస్‌కు చేరాలంటే ఆస్ట్రేలియాపై ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. బ్యాటింగ్ ఆర్డర్ పరంగా చూస్తే, హర్మన్‌ప్రీత్ కౌర్ 5వ స్థానంలో అంత లేట్‌గా బ్యాటింగ్‌కు రావడం మనం తరచుగా చూడలేదు. కాబట్టి ఆమె 4వ స్థానంలో, జెమిమా 5వ స్థానంలో



వస్తే బాగుంటుంది. జెమిమా గతంలో 5వ స్థానంలో ఆడి చాలా పరుగులు చేసింది. ఆమె క్రీజులోకి వచ్చే సమయానికి స్పిన్నర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. స్పిన్‌ను ఆడటం జెమిమా బలం. ఆమె క్రీజు వెలుపలికి వచ్చి ఆడటంతో పాటు స్వీప్స్, స్వీప్ షాట్లు బాగా ఆడుతుంది. హర్మన్‌ప్రీత్ ముందుగా వచ్చి, ఆ తర్వాత జెమిమా వస్తే ఆమెకు ఫామ్‌లోకి రావడానికి, మంచి రిథమ్ అందుకోవడానికి సహాయపడుతుంది” అని అన్నారు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 158 పరుగుల పోటీతత్వ స్కోరు సాధించి మ్యాచ్‌పై పట్టు సాధించినట్లే కనిపించింది. అయితే దక్షిణాఫ్రికా బ్యాటర్ మరిజానే కాప్ కేవలం 45 బంతుల్లోనే 81 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి, చివరి ఓవర్లో తన జట్టును గెలిపించింది. ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది మొదటి ఓటమి. దీంతో నాకౌట్ దశకు వెళ్లే మార్గం క్లిష్టంగా మారింది. మ్యాచ్ ఓడిపోయినప్పటికీ, యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి ప్రదర్శనను మిథాలీ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ చరణి ఒకే ఓవర్లో రెండు కీలక వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను 25/2 స్కోరు వద్ద దెబ్బతీసి భారత్‌ను తిరిగి మ్యాచ్‌లోకి తెచ్చింది. శ్రీ చరణి గురించి మిథాలీ మాట్లాడుతూ--- “శ్రీ చరణి త్వరగా నేర్చుకునే ఆటగాడు. ఇంగ్లండ్ వాతావరణంలోనే ఆమె అరంగేట్రం చేసింది కాబట్టి ఇక్కడి పరిస్థితులపై ఆమెకు అవగాహన ఉంది. పిచ్ నుండి స్పిన్నర్లకు పెద్దగా సహకారం లేకపోయినప్పటికీ, ఆమె స్థిరంగా స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేసింది. వేగాన్ని, లెంగ్త్‌ను మారుస్తూ తనకు కావాల్సిన ఫీల్డింగ్‌ను సెట్ చేసుకుంది. రెండో స్పెల్‌లోనూ ఆమె చాలా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులను నియంత్రించింది” అని కొనియాడారు. రెండు క్యాచ్‌లు డ్రాప్ అవ్వడం, కాప్ అద్భుత బ్యాటింగ్ కారణంగా భారత్ మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది.



# నెయ్‌మార్ రీఎంట్రీ ఖాయం..!

ఫిఫా వరల్డ్ కప్ 2026 లో సరికొత్త డ్రామా స్టార్ట్ అయింది. బ్రెజిల్ సూపర్‌స్టార్ నెయ్‌మర్ జూనియర్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించే ఒక బిగ్ అప్‌డేట్ . నార్త్ అమెరికాలో జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌లో కాఫ్ ఇంజరీ వల్ల ఫస్ట్ రెండు గ్రూప్ మ్యాచులకు దూరమైన నెయ్‌మార్, ఇప్పుడు కంప్లీట్ ఫిట్‌నెస్ సాధించి గ్రౌండ్ లోకి అడుగుపెట్టాడు. ఆదివారం తను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న పిక్చర్స్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. “థాంక్యూ గాడ్, నేను చాలా హ్యాపీగా ఉన్నా!!” అంటూ ఎమోషనల్ క్యాప్షన్ పెట్టాడు. స్కాట్లాండ్‌తో బుధవారం జరగబోయే డిసైడింగ్ గ్రూప్–జ మ్యాచ్ లో నెయ్‌మార్ ఆడటం దాదాపు ఖాయమనే హింట్ ఈ పోస్ట్ ద్వారా క్లియర్ గా అర్థమవుతోంది. నెయ్‌మార్ లేనప్పటికీ బ్రెజిల్ టీమ్ ఫస్ట్ మ్యాచ్ లో మొరాకోతో 1–1 తో డ్రా చేసుకుని, ఆ తర్వాత హైతీని 3–0 తో ఓడించి గ్రూప్–జ లో టాప్ పొజిషన్ కు చేరింది.

# క్రికెట్ ఇప్పుడు వ్యాపారమైంది..

**• క్రిస్ గేల్‌కు కీరన్ పోలార్డ్ క్షమాపణలు**



వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్, యూనివర్స్ బాస్ క్రిస్ గేల్‌కు ఆ జట్టు మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పోలార్డ్ క్షమాపణలు చెప్పాడు. క్రిస్ గేల్‌కు చెందిన 12 ఏళ్ల అరుదైన రికార్డ్‌ను కీరన్ పోలార్డ్ తాజాగా బద్దలు కొట్టాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ వరల్డ్ రికార్డ్‌తో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌కు కీరన్ పోలార్డ్ క్షమాపణలు తెలియజేశాడు. అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ 2026 సిరీస్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ తరపున ఆడిన పొలార్డ్ 56 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో 81 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. క్రిస్ గేల్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. 39 ఏళ్ల పొలార్డ్ ఇప్పటి వరకు 736 టీ20 మ్యాచ్‌లు ఆడి..14582 పరుగులు చేశాడు. 14,562 పరగులతో గేల్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ చారిత్రాత్మక రికార్డ్ అనంతరం మాట్లాడిన పోలార్డ్.. ఆసక్తిర వ్యాఖ్యలు చేశాడు. ‘మేం ఎల్లప్పుడూ ఆదర్శంగా భావించే క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టడం చాలా ప్రత్యేకమైనది. యూనివర్స్ బాస్.. నన్ను క్షమించండి. మనమిద్దం ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాం. ఆరు లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. చాలా మంది అప్‌ది ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయాలనుకుంటారు. ఎవరో ఒకరు లోయర్ ఆర్డర్‌లో వచ్చి మ్యాచ్‌ను ముగించే కష్టమైన పనిని చేయాల్సి ఉంటుంది. నేను ఆ బాధ్యతనను సవాల్‌గా స్వీకరించాను. టెక్నాలజీలానే క్రికెట్ కూడా మారుతోంది. క్రికెట్ ఇప్పుడు కేవలం ఒక ఆట మాత్రమే కాదు. అదొక వ్యాపారం. మమ్మల్ని విమర్శించిన వారందరూ ఇప్పుడు మౌనంగా మా విజయాలను ఆస్వాదిస్తారని ఆశిస్తున్నా’అని కీరన్ పోలార్డ్ చెప్పుకొచ్చాడు. పొలార్డ్, గేల్, బ్రావో వంటి ఆటగాళ్లు అంతర్జాతీయ మ్యాచ్‌ల కంటే ఫ్రాంచైజీ లీగ్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు మాజీ క్రికెటర్లు వారిపై అప్పట్లో విమర్శలు గుప్పించారు.

# ఫిఫా వరల్డ్‌కప్‌లో చరిత్ర సృష్టించిన ఈజిప్ట్

**- న్యూజిలాండ్‌పై ఈజిప్ట్ 1-3 తేడాతో విజయం**



2026 ఫిఫా వరల్డ్‌కప్‌లో ఈజిప్ట్ చరిత్ర సృష్టించింది. వరల్డ్‌కప్‌లోనే తొలి విజయం నమోదు చేసింది. తాజాగా గ్రూప్ జీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈజిప్ట్ 1–3 తేడాతో విజయం సాధించింది. ఫలితంగా ఫిఫా హిస్టరీలోనే తొలిసారి గెలుపు రుచి చూసింది. దీంతో ఈజిప్ట్ అభిమానుల సంబరాలకు హద్దుల్లేకుండా పోయాయి. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో ఈజిప్ట్ 1934లో ఎంట్రీ ఇచ్చింది. అప్పట్నుంచి 92 ఏళ్లు గడిచినా ఈ మ్యాచ్‌కు ముందు ఒక్క విజయం కూడాసాధించలేదు. కానీ తాజా మ్యాచ్‌లో జికో, సలాహ్, ట్రెజెగెట్ అద్భుతమైన రీతిలో గోల్స్ సాధించడంతో ఫిఫాలో తొలి విజయం అందుకోగలిగింది. ఇది ఈజిప్ట్ ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోనుంది! వాంకోవర్‌లోని దీజ ప్లేస్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌ను ఈజిప్ట్ ఢీ కొట్టింది. అయితే ఈజిప్ట్ కంటే మెరుగైన న్యూజిలాండ్ జట్టు ఆటను దూకుడుగానే ప్రారంభించింది. ఆరంభంలోనే కివీస్ ప్లేయర్లు సర్‌ప్రీత్ సింగ్, ఎలిజా జస్ట్ గోల్స్ చేసేందుకు ప్రయత్నించినా ఈజిప్ట్ అడ్డుకుంది. అయితే 15వ నిమిషంలో కార్నర్ నుంచి వచ్చిన బంతిని ఫిన్ సుర్మాన్ బుల్లెట్ వేగంతో గోల్ చేసి న్యూజిలాండ్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. దీనికి ఈజిప్ట్ కూడా గట్టిగానే బదులిచ్చింది. స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. అయితే ఫస్టాఫ్ ముగిసే ముగింట సలాహ్, ఇమామ్ అషూర్ ఇద్దరూ గోల్ చేసేందుకు దగ్గరగా వచ్చారు. కానీ న్యూజిలాండ్ అడ్డుకోవడంతో 1–0తో ఈజిప్ట్ వెనుజంలో తొలి భాగం ముగించింది. అయితే సెంకడ్ హాఫ్‌లో ఈజిప్ట్ అద్భుతంగా పోరాడింది. ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే న్యూజిలాండ్ మరో గోల్‌కు దగ్గరగా వెళ్లింది. కాలమ్ మెక్‌కోవాట్ తలతో కొట్టిన బంతిని, ఈజిప్ట్ గోల్ కీపర్ మోస్తఫా షోబీర్ అద్భుతంగా ఆడ్డుకున్నాడు. అనంతరం ఈజిప్ట్ ఆటగాడు జీకో ఫ్రీ హెడర్ (58వ నిమిషం) గోల్ కొట్టి స్కోర్లను సమం చేశాడు. ఆ తర్వాత తొమ్మిది నిమిషాలకే సలాహ్ (67వ ని) బంతిని నెట్‌లోకి పంపించి ఈజిప్ట్‌కు ఆధిక్యం అందించాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. ఈ లీడ్‌ను అలాగే కాపాడుకుంటూ ఈజిప్ట్ మ్యాచ్ ఎండింగ్ దాకా తీసుకెళ్లింది. ఆట ముగియడానికి ఎనిమిది నిమిషాలు ఉండగా ఈజిప్ట్ తరఫున ట్రెజెగెట్ (82 వ ని) మూడో గోల్ చేసి విజయాన్ని జట్టుకు విజయం ఖరారు చేశాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. తాజా విజయంతో ఈజిప్ట్ గ్రూప్ జీ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో నాకౌట్ దశకు చేరువైంది. రెండు మ్యాచ్‌ల్లో ఒక డ్రా, ఒక గెలుపుతో ఈజిప్ట్ ఖాతాలో ప్రస్తుతం నాలుగు పాయింట్లు ఉన్నాయి. మరోవైపు ఈ ఓటమితో నాలుగో స్థానంలో (1 పాయింట్) ఉంది. ఇరాన్ రెండో (2 పాయింట్లు), బెల్జియం (2 పాయింట్లు)మూడో ప్లేస్‌లో ఉన్నాయి. అలాగే సోమవారం జరిగిన ఉరుగ్వే- కేప్ వెర్దే మ్యాచ్ 2–2తో డ్రాగా ముగిసింది. ఈ ఫిఫాలో తొలిసారి ఆడుతున్న కేప్ వెర్దే వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ప్రదర్శనతో ఆశ్చర్యానికి గురిచేసింది. గత వారం టోర్నమెంట్ ఫేవరెట్ స్పెయిన్‌కు షాకిచ్చిన ఈ పసికూన, తాజాగా రెండుసార్లు ప్రపంచ కప్ విజేత ఉరుగ్వేపై కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. ఫస్టాఫ్‌లో ఉరుగ్వే రెండు గోల్స్, కేప్ వెర్దే ఒక గోల్ సాధించాయి. ఆ జట్టు తరఫున అరాహ్జో (44వ), అగస్టిన్ కానోబియో (45౦6 వ) నిమిషంలో, కేప్ వెర్దే (21 వ) గోల్స్ సాధించారు. దీంతో తొలి అర్ధ భాగం లో ఉరుగ్వే 2–1తో లీడ్‌లో నిలిచింది. సెకండాఫ్‌లో కేప్ వెర్దే పుంజుకున్న తీరు అద్భుతం. ఆ జట్టు హీలియో వరేలా (61 వ) నిమిషంలో గోల్ సాధించి స్కోర్లను సమం చేసింది. ఆ తర్వాత ఏ జట్టు గోల్ చేయకపోవడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. ఈ

# నా గురించి జనాలకు తెలియదు: వైభవ్ సూర్యవంశీ

తాను 50 ఓవర్ల క్రికెట్‌ను చాలా ఆడానని, ఆ విషయం జనాలకు తెలియదని టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అన్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైనా తనపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశాడు. శ్రీలంక గడ్డపై ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 11 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించి ప్రపంచ రికార్డ్‌ను నమోదు చేశాడు. లిస్ట్–ఏ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ . శ్రీలంక ఆటగాడు కుశాల్య వీర రత్నే(12 బంతులు) 20 ఏళ్ల ముందు నెలకొల్పిన రికార్డ్‌ను వైభవ్ తాజా ఇన్నింగ్స్‌తో బద్దలు కొట్టాడు. ఈ సంచలన ప్రదర్శనతో భారత్–ఏ 66 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్–ఏ విజయంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మాట్లాడిన వైభవ్ సూర్యవంశీ తనపై వచ్చిన విమర్శలపై స్పందించాడు. అలాగే ఈ సిరీస్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నట్లు వెల్లడించాడు. ‘రికార్డ్ గురించి నాకు తెలియదు. దాని గురించి ఆలోచించ లేదు. నా ప్రణాళికలను మాత్రమే అమలు



చేశా. తొలి 10 ఓవర్లలో ఎలా ఆడాలనుకున్నానో అదే చేసి చూపించా. నాపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ సిరీస్ ఆరంభంలో నేను అనుకున్న విధంగా ఆడలేదు. కోచ్‌లతో మాట్లాడి.. రిథమ్‌ను అందుకొన్నా. నా తప్పిదాలను సరిదిద్దుకున్నా. నేను 50 ఓవర్ల క్రికెట్ చాలా ఆడా. ఆ విషయం ప్రజలకు తెలియదు. విభిన్న పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను తీసుకోవడం ఇష్టపడతా. ఇప్పుడు ఫైనల్లో మంచి ఇన్నింగ్స్ ఆడటం బాగుంది.’అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్–ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 377 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 94) తృటిలో శతకం చేజారగా.. తిలక్ వర్మ(90 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 67) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక–ఏ బౌలర్లలో మహమ్మద్ షిరాజ్, సహన్ అరాచిగే, దులజ్ సముదితా తలో వికెట్ తీయగా.. కుగతాస్ మతులన్, రవిందు ఫెర్నాండో, వానుజ సాహన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం శ్రీలంక–ఏ 47.1 ఓవరల్లో 311 పరుగులకు ఆలౌటైంది. భారత్–ఏ బౌలర్లలో యశ్ ఠాకూర్(3/45), విప్రజ్ నిగమ్(3/60) మూడేసి వికెట్లు తీయగా.. అశోక్ శర్మ,తిలక్ వర్మ చెరో వికెట్ తీసారు. అనుకూల్ రాయ్(2/42) రెండు వికెట్లు దక్కాయి.

మంగళవారం, జూన్ 23, 2026 | ప్రజావాణి తెలుగు డైలీ | 14

## లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబై, జూన్ 22:** గత వారం ఆఖరి రోజైన శుక్రవారం నాటి నష్టాల నుంచి కోలుకుంటూ, ఈ వారం మొదటి రోజైన సోమవారం (జూన్ 22) భారత స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, గ్లోబల్ మార్కెట్ల మద్దతుతో దలాల్ స్ట్రీట్ ఈరోజు ఆరంభం నుంచే పటిష్ఠంగా సాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీ రెండు సూచీలు దాదాపు 0.38% మేర లాభపడ్డాయి.ఇవాళ ట్రేడింగ్ ముగిసే సమయానికి మార్కెట్ సూచీల వివరాలు ఇలా ఉన్నాయి.. నిఫ్టీ 50 సూచీ నేటి ట్రేడింగ్‌లో 89.80 పాయింట్లు (0.37 శాతం) లాభపడి 24,102.90 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ (దీూజు 291.17 పాయింట్లు (0.38శాతం) పెరిగి 77,094.07 వద్ద స్థిరపడింది.




**నేటి ట్రేడింగ్ సరళి**

ఈ ఉదయం మార్కెట్లు గ్యాప్-అప్ ఓపెనింగ్‌తో భారీ లాభాల్లో ప్రారంభమయ్యాయి. నిఫ్టీ 24,106.60 వద్ద, సెన్సెక్స్ 77,1 60.67 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో నిఫ్టీ 24,168.05 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకగా, సెన్సెక్స్ 77,325.56 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది. అయితే, చివరి గంటలో ఒడుదొడుకుల వల్ల మధ్యాహ్నం 3 గంటల తర్వాత మార్కెట్లలో కొంత లాభాల స్వీకరణ కనిపించినప్పటికీ, సూచీలు తమ కీలకమైన మద్దతు స్థాయిలను కాపాడుకుంటూ గ్రీన్ జోన్‌లోనే ముగిశాయి.

**మార్కెట్ లాభాలకు ప్రధాన కారణాలు**

అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న దౌత్య పరమైన చర్చల్లో పురోగతి కనిపిస్తోందన్న వార్తలతో అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కాస్త తగ్గాయి. ఇది ప్రపంచ మార్కెట్లలో సానుకూలతను నింపింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 80 డాలర్ల దిగువన కొనసాగడం కూడా భారత మార్కెట్లకు సానుకూలంగా మారింది. శుక్రవారం ఐటీ షేర్లలో వచ్చిన భారీ పతనం తర్వాత, ఈరోజు ఐటీ, ఫార్మా రంగాలు (ముఖ్యంగా సిప్లా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా) మార్కెట్‌ను ముందుకు నడిపించాయి. ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు ఈరోజు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి.

## సూచీలకు లాభాల జోష్ 400 పాయింట్ల పైకి సెన్సెక్స్

స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. జూన్ 19నాటి ట్రేడింగ్‌లో విదేశీ మదుపర్లు రూ.4,859 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయడం సానుకూలంగా మారింది. అలాగే క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (94.25) బలపడడం దేశీయ సూచీలలో జోష్ నింపుతోంది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా లాభాల్లో కదలాడుతున్నాయి




గత సెషన్ ముగింపు (76,802)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 360 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ అదే జోరు కొనసాగిస్తోంది. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 405 పాయింట్ల లాభంతో 77,208 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 122 పాయింట్ల లాభంతో 24,135 వద్ద కదలాడుతోంది సెన్సెక్స్, నిఫ్టీలో వోల్టాస్, పీబీ ఫిన్‌టెక్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, సిప్లా మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . కమిన్స్, వోర్నివా టీడీ, మదర్సన్, వరుణ్ బేవరేజెస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతు న్నాయి. బ్యాంక్ నిఫ్టీ 157 పాయింట్ల లాభంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 261 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

### ఈ రోజు మీ నగరంలో ఎలా ఉన్నాయంటే

బంగారం కొనాలనుకునే వారికి శుభవార్త. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం ధరలు హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, డాలర్ బలపడడం మొదలైన కారణాలతో పసిడి ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. నాకు ఇష్ట మైన భారతీయ, పాకిస్థానీ వ్యక్తులు వీళ్లే: అమెరికా ఉపగుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,46,070గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,33,890గా ఉంది. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో 24




క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,220గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,34,040గా ఉంది.

## గ్యాస్‌తోనే మా భవిష్యత్ అభివృద్ధి

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగంలోని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) స్వరూపం మారిపోతోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ ఉత్పత్తిలో మెజారిటీ వాటా ముడి చమురుదే. ఇప్పుడు ఈ స్థానాన్ని గ్యాస్ ఆక్రమించినట్టు కంపెనీ చైర్మన్ అరుణ్ కుమార్ సింగ్ చెప్పారు. దీంతో ఓఎన్‌జీసీని ఇక చమురు, గ్యాస్ కంపెనీగా కాకుండా గ్యాస్, ఆయిల్ కంపెనీగా చూడాలన్నారు. కంపెనీ భవిష్యత్ అభివృద్ధికి కూడా గ్యాస్ ఉత్పత్తే ప్రధాన చోదక శక్తి అవుతుందన్నారు. దేశంలో గ్యాస్‌కు పెరుగుతున్న గిరాకీ, గ్యాస్ ధరలకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు, అందుబాటులోకి రానున్న కొత్త సహజ వాయు క్షేత్రాలు ఇందుకు ప్రధాన కారణమని సింగ్ చెప్పారు. కొత్త చమురు నిక్షేపాలు ఏమీ కనుగొనకపోతే చమురు ఉత్పత్తిలో ఓఎన్‌జీసీ ఎదుగూబొదుగు ఏ మాత్రం ఉండదన్నారు. ఇప్పటికే గ్యాస్ నిక్షేపాలు కనుగొన్న కొన్ని క్షేత్రాల్లో వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని అరుణ్ కుమార్ తెలిపారు. సముద్ర గర్భంలో చమురు, గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి కోసం తమ సంస్థ దాదాపు రూ.33,000 కోట్లు ఖర్చు




చేస్తున్నట్టు సింగ్ చెప్పారు.రష్యా, యూఏఈ నుంచి మరింత చమురురష్యా, యూఏఈ నుంచి భారత్ చమురు దిగుమతులు మరింత పెంచింది. గత నెల (మే)లో రష్యా నుంచి రోజుకు సగటున 19.1 లక్షల బ్యారళ్లుగా ఉన్న చమురు దిగుమతి ఈ నెల 19వ తేదీ నాటికి 26.6 లక్షల బ్యారళ్లకు చేరింది. ఇదే సమయంలో యూఏఈ నుంచి దిగుమతయ్యే రోజువారీ సగటు దిగుమతులు స్వల్పంగా 6.44 లక్షల బ్యారళ్ల నుంచి 6.36 లక్షల బ్యారళ్లకు తగ్గింది. రవాణా నౌకల రాకపోకలను పర్యవేక్షించే కెప్లర్ అనే సంస్థ ఈ విషయాలను వెల్లడించింది. ఈ నెల 19 వరకు సౌదీ అరేబియా నుంచి రోజుకు సగటున 3.84 లక్షల బ్యారళ్లు, వెనెజువెలా నుంచి 2.09 లక్షల బ్యారళ్ల చమురు మన దేశానికి దిగుమతైంది. ఇదే సమయంలో అమెరికా నుంచి రోజూ దిగుమతయ్యే చమురు మాత్రం 2.52 లక్షల బ్యారళ్ల నుంచి 91,000 బ్యారళ్లకు పడిపోయింది.

## ఫార్మాలో 'హెచ్‌ఆర్‌వీ ఫార్మా' సంచలనం

**ముంబై:** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హెచ్‌ఆర్‌వీ ఫార్మా ఇప్పుడు భారత ఫార్మా రంగంలో సరికొత్త సంచలనం. కంపెనీకి సొంతంగా ఒక్క ఉత్పత్తి యూనిట్ కూడా లేదు. ఉన్నదల్లా సొంత డ్రగ్ మాస్టర్ ఫైల్స్ (డీఎంఎఫ్), అంతర్జాతీయ కస్టమర్లతో చక్కటి వ్యాపార సంబంధాలు మాత్రమే. ఈ సంబంధాలతో గత ఆర్థిక సంవత్సరం హెచ్‌ఆర్‌వీ ఫార్మా ఏకంగా రూ.650 కోట్ల నుంచి రూ.700 కోట్ల ఆదాయం నమోదు చేసింది. మరికొద్ది సంవత్సరాల్లో దీన్ని రూ.1,000 కోట్లకు తీసుకువెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఐదేళ్లుగా కంపెనీ ఆదాయ వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకుంటే కంపెనీకి ఇదేమీ పెద్ద కష్టం కాకపోవచ్చు.

ఇదీ బిజినెస్ మోడల్: మన దేశంలో తుది ఔషధాల తయారీకి అవసరమైన యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రిడియెంట్స్ (ఏపీఐ) తయారు చేసే కంపెనీలు అనేకం ఉన్నాయి. ఇందులో 650కు పైగా కంపెనీలకు అమెరికా ఆహార ఔషధ నియంత్రణ మండలి లేదా యూరోపియన్ యూనియన్ గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ (జీఎంపీ) నాణ్యతా ప్రమాణాల గుర్తింపు ఉంది. ఈ కంపెనీలు తమ ఉత్పత్తి సామర్థ్యంలో ప్రస్తుతం 50 నుంచి 55 శాతానికి మించి ఉపయోగించుకోవడం లేదు. ఇక్కడే హెచ్‌ఆర్‌వీ ఫార్మా ఎండీ,సీఈఓ హరి కిరణ్ చెరెడ్డి చక్కటి వ్యాపార అవకా శాన్ని చూశారు.ఇందులో 53 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని.. ఆ కంపెనీల్లో తన అంతర్జాతీయ క్లయింట్లకు అవసరమైన ఏపీఐలు తయారు చేయించి సరఫరా చేస్తున్నారు. దీంతో కంపెనీలకు ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు హెచ్‌ఆర్‌వీ ఫార్మాకు సొంతంగా ఒక్క ఏపీఐ తయారీ యూనిట్ లేకుండా రూ.వందల కోట్ల బిజినెస్ చేసే అవకాశం ఏర్పడింది. క్యాబ్స్ రంగంలో ఉబర్, ఓలా, ఫుడ్ బిజినట?సలో స్విగ్గీ, జొమాటో తరహాలో ఫార్మా రంగంలో సరికొత్త బిజినట?సకు హెచ్‌ఆర్‌వీ ఫార్మా శ్రీకారం చుట్టిందని చెప్పవచ్చు.

## అంతర్జాతీయ పరిణామాలే కీలకం

వారం భారత స్టాక్ మార్కెట్ల గమనం.. అంతర్జాతీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. ఇరాన్-అమెరికా శాంతి ఒప్పందం నేపథ్యంలో గత వారం వరుసగా నాలుగు సెషన్లు లాభాల్లో సాగాయి. తాజాగా ఇరాన్ అన్ని షరతులకు ఒప్పుకోలేదని ట్రంప్ ప్రకటించటం, ఇజ్రాయెల్ మళ్లీ దాడులకు దిగటంతో పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయి. ఈ పరి స్థితుల్లో మదుపరులు వేచి చూసే ధోరణిని అనుసరించటం మంచిది.

త్నం..



**స్టాక్ రికమండేషన్స్**

భారత్ డైనమిక్స్ లిమిటెడ్: గత ఏడాది మే నెలలో జీవితకాల గరిష్ఠానికి చేరుకున్న ఈ షేరు ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 50 శాతం మేర పతనమైంది. అప్పటి నుంచి టర్న్ అరౌండ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి. బైయింగ్ మూమెంటమ్ కనిపిస్తోంది. చివరి ఆరు సెషన్లలో 18 శాతం పెరిగి 200 రోజుల మూవింగ్ యావరేజీకి చేరుకోవటం గమనార్హం. గత శుక్రవారం రూ.1,373 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,350 ఎగువన ప్రవేశించి రూ.1,500 టార్గెట్ ధంతో కొనుగోలు చేయవచ్చు. అయితే

**నేషనల్ అల్యూమినియం:** ఈ ఏడాది ఫిబ్రవరిలో జీవితకాల గరిష్ఠానికి చేరిన తర్వాత ఈ షేరు సైడ్‌వ సలో చలిస్తోంది. ప్రస్తుతం రూ.376 వద్ద మద్దతు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఒడుదొడుకులు లేకపోవటంతో ఇన్వెస్టర్లు దీనిపై ఆసక్తి కనబరుస్తున్నారు. రిలేటివ్ స్ట్రెంత్ మెరుగ్గా ఉంది. గత శుక్రవారం రూ.376 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.370 ఎగువన ఎంటరై రూ.470/500 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అయితే రూ.360 స్థాయిని కచ్చితమైన స్టాప్‌ల్ష?సగా పెట్టుకోవాలి.

**ఎటర్నల్:** గత అక్టోబరులో జీవితకాల గరిష్ఠాన్ని చేరిన తర్వాత ఈ కౌంటర్‌లో 42 శాతం వరకు దిద్దుబాటు జరిగింది. రూ.214 వద్ద మద్దతు తీసుకుని దాదాపు 23 శాతం పెరిగింది. 200 రోజుల మూవింగ్ యావరేజీని బ్రేక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. క్రొనుగోలు చేయవచ్చు. అయితే రూ.2,100 స్థాయిని స్టాప్‌ల్షసగా పెట్టుకోవాలి.

## వాట్సాప్ సీఈఓగా క్రెడ్ వ్యవస్థాపకుడు కునాల్

అంతర్జాతీయ టెక్ రంగంలో మరో భారతీయుడికి కీలక బాధ్యతలు దక్కాయి. క్రెడ్ సంస్థ వ్యవస్థాపకుడు కునాల్ షాను వాట్సాప్ గ్లోబల్ సీఈఓగా ఎంపిక చేశామని మెటా తాజాగా ప్రకటించింది. విల్ కాత్‌కార్ట్ తరువాత సీఈఓ బాధ్యతలను కునాల్ స్వీకరిస్తారని తెలిపింది. మెసేజింగ్ యాప్‌గా మొదలైన వాట్సాప్ ప్రయాణం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో కునాల్‌కు నాయకత్వ బాధ్యతలు దక్కడం టెక్ ప్రపంచంలో ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.2019లో కునాల్ క్రెడ్ సంస్థను స్థాపించారు. అంచలంచెలుగా సంస్థను అభివృద్ధి చేశారు. ఇటీవలే సంస్థ లాభాల బాట పట్టింది. ఆంత్రప్రెన్యూర్‌గా, కొత్త ఉత్పత్తుల రూపశిల్పిగా విశేష అనుభవం కలిగిన కునాల్ వాట్సాప్‌కు మార్గనిర్దేశనం చేసేందుకు తగిన వ్యక్తి అని మెటా పేర్కొంది. క్రెడ్‌ను కునాల్ భారత్‌లో అత్యంత ముఖ్య టెక్ కంపెనీల్లో ఒకటిగా తీర్చిదిద్దారని ప్రశంసించింది. టెక్ ప్రపంచంపై ఆయనకు గొప్ప అవగాహన ఉందని పేర్కొంది.




వాట్సాప్ విషయంలో ఆయనకున్న అభిప్రాయాల దృష్ట్యా నాయకత్వ బాధ్యతలు అప్పగించామని మెటా చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ క్రిస్ తెలిపారు.క్రెడిట్ కార్డుల బిల్లులను సమయానికి చెల్లించే యూజర్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో షా క్రెడ్‌ను ప్రారంభించారు. యూజర్ల ఆదరణతో క్రమక్రమంగా విస్తరించిన క్రెడ్‌కు ప్రస్తుతం 17 మిలియన్ సభ్యులు ఉన్నారు. చెల్లింపులు, రుణాలు, వాణిజ్య సేవలు, వెల్త్ మేనేజ్‌మెంట్, క్రెడిట్ కార్డుల విభాగాల్లోకి కూడా క్రెడ్ విస్తరి ంచింది. ఇక వ్యక్తిగత మెసేజింగ్ యాప్‌గా ప్రయాణం ప్రారంభించిన వాట్సాప్ ప్రస్తుతం వాణిజ్య అవసరాలకు కూడా కీలకంగా మారింది.

### ఆదాయం రూ.6 లక్షలే కానీ రూ.11 లక్షలకు ట్యాక్స్ నోటీసు

## ఫ్రెండ్‌కి అప్పు ఇవ్వడం ఎంత పని చేసింది

రోహిత్ ప్రేమ్‌జీ ఛేడా అనే వ్యక్తి అసెస్మెంట్ ఇయర్ 2017-18కి గానూ 2017, సెప్టెంబర్ 28వ తేదీన ఐటీఆర్ దాఖలు చేశారు. మొత్త ఆదాయాన్ని రూ.6.28 లక్షలుగా ప్రకటించారు. అయితే, కొన్ని సంవత్సరాల తర్వాత ఆదాయపు పన్ను శాఖ ఈయన కేసును మళ్లీ రీఓపెన్ చేసింది. రోహిత్ అనే వ్యక్తి నిలేష్ భరానీ అనే మరో వ్యక్తికి రూ.5 లక్షల నగదు రూపంలో లోన్ ఇచ్చాడని, ఆ ఆదాయాన్ని ఐటీఆర్‌లో చూపించలేదనే కారణంగా ఐటీ శాఖ తిరిగి అసెస్మెంట్ ప్రారంభించింది. రూ.5 లక్షల మొత్తాన్ని సెక్షన్ 69 కింద వివరణ లేని నగదుగా పరిగణించి పన్ను డిమాండ్ నోటీసు పంపించింది.ఐటీ అధికారులు 2022, జులై 22వ తేదీన సెక్షన్ 148ూ(ఎ) కింద రీఅసెస్మెంట్ నోటీసు జారీ చేశారు. దీనిపై అసెసింగ్ ఆఫీసర్, కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఇద్దరూ ట్యాక్స్ పేయర్ వాదనలను తోసిపుచ్చుతూ రూ.5 లక్షల ఆదాయాన్ని అదనంగా చేర్చారు. కానీ, పన్ను చెల్లింపుదారుడైన రోహిత కోర్టులో రెండు ప్రధాన వాదనలను లేవనెత్తారు.



# నా కెరీర్‌కు థియేటరే పునాది.. : విజయ్ దేవరకొండ



ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.

తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు.

చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎణ × శౌర్యువ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.

# బాలకృష్ణ- కొరటాల కాంబో

## 25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం





బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

---------------

# ప్రేక్షకుల దృక్కోణం మారింది

## అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్



సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.

# చీరకట్టులో కూడా గ్లామర్ కి సరికొత్త నిర్వచనం..



సినిమా తెరపై అందాలు ఆరబోయడంలో తన తర్వాతే ఎవరైనా అనే రేంజ్ లో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 1996 ఆగస్టు 5 కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లాలోని తుమకూరులో జన్మించింది. అక్కడే బిషప్ సార్గెంట్ స్కూల్లో స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె.. ఆ తర్వాత జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ ఇన్ కోసం బెంగళూరుకి వెళ్ళింది. ఫ్రీ స్టైల్ , బెల్లీ, వెస్ట్రన్ తో సహా వివిధ నృత్య రూపాలలో శిక్షణ కూడా అందుకున్న ఈమె.. క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగళూరు పోటీ కోసం ఆడిషన్ కూడా చేయబడింది. అంతేకాదు 2014లో మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీలలో రన్నరప్ గా నిలిచి అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ పోటీలలో రన్నరప్ గా నిలిచిన తరువాతే దర్శకుడు మహేష్ బాబు ఈమెను గుర్తించి.. ఈమెకు సినిమాలలో అవకాశాన్ని కల్పించారు. అలా 2016 లో వచ్చిన క్రేజీ బాయ్ అనే చిత్రం ద్వారా కన్నడ సినీ పరిశ్రమకు పరిచయం అయింది. 2016 నుండి సుమారుగా 2022 వరకు కన్నడలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఆషిక తొలిసారి పట్టతు అరసన్ అనే తమిళ చిత్రం ద్వారా తన నటన జీవితాన్ని విస్తరించుకుంది. తెలుగులో 2023లో కళ్యాణ్ రామ్ హీరోగా, రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో వచ్చిన అమిగోస్ అనే చిత్రం ద్వారా తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇక ఈ సినిమా తర్వాత నాగార్జున, అల్లరి నరేష్ , రాజ్ తరుణ్ కలయికలో వచ్చిన నా సామిరంగా అనే సినిమాలో వరమహాలక్ష్మి అలియాస్ వరాలు పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ రెండు తెలుగు చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఈ ఏడాది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో గ్లామర్ డోస్ దట్టించి మరీ నటించింది. ఇక ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంటుంది అనుకున్నారు.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ

## కూతురు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం



దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు

## అవన్నీ ఫేక్..నమ్మొద్దంటూ ప్రకటన విడుదల




ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోక్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్ అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరపున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com